

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 16 అక్టోబర్ 2023 16 పేజీలు


## ములుగు జిల్లా అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యం

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ సమక్షంలో కారెక్కిన భూక్య దేవ్‌సింగ్, టిడిపి జిల్లా అధ్యక్షులు ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి**



*ములుగు, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

హైదరాబాద్ లో ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్...

16లో..

# నేడు జనగామకు సీఎం... కేసీఆర్

## మెడికల్ కళాశాల స్థలంలో బహిరంగ సభ

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తెలంగాణ రాష్ట్రంలో సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లాకేంద్రంలో నేడు ( సోమవారం )నిర్వహించే బీఆర్ఎస్ బహిరంగ సభలో పాల్గొనేందుకు సీఎం కేసీఆర్ హా జరుకానునానరు. సభను సస్సెస్ చేసేందుకు పార్టీ శ్రేణులు గత పదిరోజులుగా దగ్గరుండి పర్యవేక్షిస్తూ సభావేదికను పూర్తిచేశారు. నేడు మధ్యాహ్నం 2గంటలకు జరిగే ఈ బహిరంగ సభ కోసం సిద్దిపేట రోడ్డులోని మెడికల్ కళాశాల స్థలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ జనగామ నియోజకవర్గంలో వరాలు కురిపించనున్నట్లు బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు...

**ముఖ్యమంత్రి రాకతో పోలీసుల తనిఖీలు..:**



**జనగామ ప్రధాన కూడలి నుంచి ర్యాలీ**

**సీఎం సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరనున్న ప్రముఖులు..:**

2లో..

# పోటాపోటిగా మేనిఫెస్టోలు... బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్



2లో..

- ఉచితాలకు రాలేనా ఓట్లు...?
- ఓరుగల్లు ఓటర్లు ఎటువైపో...?

*ప్రభాతవార్త- హన్మకొండ:*

పార్టీల మేనిఫెస్టోలు ఉచితాలతో ఓటర్లను ఆకర్షించే పథకాలతో అటు కాంగ్రెస్ ఇటు బీఆర్ఎస్ పార్టీలు పోటాపోటిగా మేనిఫెస్టోలను ప్రకటిస్తూ ప్రజలను ఆకర్షించాలని ఉచిత పథకాలతో హేరెత్తిస్తున్నాయి. కాగా చారిత్రాత్మకమైన రాజకీయ చైతన్యం కలిగిన ఓరుగల్లు ఓటర్లు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారో అనే చర్చ రాజకీయ విష్లేశకులకు సైతం అంతుపట్టడం లేదు. గత రెండు పర్యాయాలుగా గులాబి పార్టీని ఆదరించి నప్పటికి తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం పెల్లు బిక్కు తున్న ప్రజావ్యతిరేకతను తమ పార్టీకి అనుకూలంగా మలుచు...

వివరాలు 2లో..

**- జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్.శివలింగయ్య**

# ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు ప్రజావాణి కార్యక్రమం రద్దు



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తెలంగాణ శాసనసభ ఎన్నికలు 2023 ప్రక్రియ ముగిసేవరకు ప్రజావాణి కార్యక్రమం రద్దుచేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా..




# నేడు జనగామకు సీఎం కేసీఆర్ రాక..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

**మొదటి పేజీ తరువాయి :** తెలంగాణ రాష్ట్రంలో సాధారణ ఎన్నికల ప్రచా రంలో భాగంగా జిల్లాకేంద్రంలో నేడు ( సోమ వారం )నిర్వహించే బీఆర్ఎస్ బహిరంగ సభలో పాల్గొనేందుకు సీఎం కేసీఆర్ హాజరుకాను నానరు. సభను సక్సెస్ చేసేందుకు పార్టీ శ్రేణులు గత పదిరోజులుగా దగ్గరుండి పర్య వేక్షిస్తూ సభావేదికను పూర్తిచేశారు. నేడు మధ్యాహ్నం 2గంటలకు జరిగే ఈ బహిరంగ సభ కోసం సిద్దిపేట రోడ్డులోని మెడికల్ కళాశాల స్థలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ జనగామ నియోజకవర్గంలో వరాలు కురిపించనున్నట్లు బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు.

**- ముఖ్యమంత్రి రాకతో పోలీసుల తనిఖీలు..:**

సభా వేదిక, హెలిప్యాడ్ తదితర చోట్ల సీఎం ప్రత్యేక నిఘా విభాగం, డాగ్, బాంబ్‌స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేపట్టాయి. వికాస్‌నగర్ నుంచి సభావేదిక వరకు కేసీఆర్ వచ్చే రోడ్డును వారి ఆధీనంలోకి తీసుకున్నారు. ఇద్దరు డీసీపీలు, ఏడుగురు ఏసీపీలు, 20మంది సీఐలు, 55మంది ఎస్ఐలు, ఏఎస్ఐలు, 107మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 223మంది కానిస్టేబుళ్లు, 22మంది మహిళా కానిస్టేబుళ్లు,



97మంది హోంగార్డులు, 97మంది క్విక్ రెస్పాన్స్ బృందాలు, ఐదు సాధారణ టీంలతో బందోబస్తు చేపట్టనున్నారు.

**- సభకు వచ్చేవారికి పార్కింగ్ ఇక్కడే..:**

బచ్చన్నపేట, చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, నర్మెట, తరిగొప్పులకు చెందిన వాహనాలు బాలాజీ కన్వెన్షన్, వడ్లకొండ బైపాస్‌రోడ్డు, గిర్నిగడ్డ, జనగామ పట్టణం, రూరల్ పరిధిలోని వెహికిల్స్ ఆర్ అండ్ బి అతిథిగృహం ఆవరణలోని సీతాఫల్ మార్కెట్ యార్డులో పార్కింగ్ ఎక్కడా ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నారు. కాగా, సభా వేదిక వద్ద రెండు అంబులెన్స్‌లు, ప్రజల కోసం వాటర్‌బాటిళ్లు, మజ్జిగప్యాకెట్లు అందు బాటులో ఉంచనున్నట్లు పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు.

**- జనగామ ప్రధాన కూడలి నుంచి ర్యాలీ..:**

సీఎం కేసీఆర్ మధ్యాహ్నం 2గంటలకు హెలికాప్టర్‌లో జనగామకు చేరుకోనున్నారు. ఈ మేరకు ముందుగా ఉదయం 11గంటలకు జనగామ ప్రధాన కూడలి అంబేద్కర్ విగ్రహం నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి పార్టీ శ్రేణులు, ప్రముఖులతో కలిసి బోనాలు, కోలాటం, ఒగ్గడోలు, డప్పుచప్పుళ్లతో బహిరంగ సభకు చేరుకుంటారు. హెలిప్యాడ్ వద్ద సీఎంకు స్వాగతం పలికి ప్రత్యేక వాహనంలో వేదిక వద్దకు తీసుకరానున్నారు.

**- సీఎం సమక్షంలో బీఆర్ఎస్‌లో**



**చేరనున్న ప్రముఖులు** జనగామ నియోజకవర్గం జనగామ పట్టణం చేరనయల పట్టణానికి చెందిన పలువురు కౌన్సిలర్లు, తదితర పార్టీలకు చెందిన ముఖ్యనాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకోనున్నారు.

## ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు
# ప్రజావాణి కార్యక్రమం రద్దు

**- జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్.శివలింగయ్య**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

**మొదటి పేజీ తరువాయి :**తెలంగాణ శాసనసభ ఎన్నికలు 2023 ప్రక్రియ ముగిసేవరకు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివ లింగయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 9న ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తరువాత ఎన్నికల ప్రవర్తన నియ మావళి డిసెంబరు 5వరకు అమలులో ఉంటుందని, జిల్లాలోని ఉద్యోగులంతా ఎన్నికల విధులలో నిమగ్నమైనందున ఎవరు అందుబాటులో ఉండరని, కావున ప్రజల సౌకర్యార్థం వారు ఇబ్బందిపడకుండా ఉండేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించే తదుపరి తేదీలను తెలియచేస్తామని, ప్రజలు గమనించి కార్యాలయానికి రావద్దని ఈసందర్భంగా కోరారు.

## కేసిఆర్ చేతుల మీదుగా
# బిఫాం తీసుకున్న నాగజ్యోతి

ములుగు, అక్టోబర్ 15, ప్రభాతవార్త :



**మొదటి పేజీ తరువాయి :**ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతికి బిఆర్ఎస్ పార్టీ అధినేత, సిఎం కేసీఆర్ సోమ వారం బి ఫాం అంద జేశారు. హైదరాబాద్‌లో తెలంగాణ భవన్‌లో రాష్ట్ర అసెంబ్లీ అభ్య ర్థులతో సిఎం కేసీఆర్ సమావేశం ఏర్పాటు చేసి, దిశా నిర్దేశం చేశారు. అలాగే అదే సమా వేశంలో 51 మందికి బి ఫాంలు అందించారు. మిగతా వారికి రెండు రోజుల్లో ఇస్తామని ప్రకటించినప్పటికీ కేసిఆర్‌ను కలిసిన బడే నాగజ్యోతికి బి ఫాం అందజేసి, గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

# పోటాపోటిగా మేనిఫెస్టోలు... కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

ప్రభాతవార్త- హన్మకొండ:

**మొదటి పేజీ తరువాయి :**పార్టీల మేనిఫెస్టోలు ఉచితాలతో ఓటర్లను ఆకర్షించే పథకాలతో అటు కాంగ్రెస్ ఇటు బీఆర్ఎస్ పార్టీలు పోటాపోటిగా మేనిఫెస్టోలను ప్రకటిస్తూ ప్రజలను ఆకర్షించాలని ఉచిత పథకాలతో హోరెత్తిస్తున్నాయి. కాగా చారిత్రాత్మకమైన రాజకీయ చైతన్యం కలిగిన ఓరుగల్లు ఓటర్లు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారో అనే చర్చ రాజకీయ విశ్లేషకులకు సైతం అంతుపట్టడం లేదు. గత రెండు పర్యాయాలుగా గులాబీ పార్టీని ఆదరించినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం పెల్లుబికుతున్న ప్రజావ్యతిరేకతను తమ పార్టీకి అనుకూలంగా మలుచుకోవాలని హస్తం పార్టీ ఆరు గ్యారంటీ హామీలను ప్రకటించిన విషయం విధితమే కాగా అధికార బిఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ కాంగ్రెస్ పార్టీకి రోజు రోజుకు పెరుగుతున్న గ్రాసం తగ్గించడానికి ఆరు గ్యారంటీలకు దీటుగా ఆదివారం బీఆర్ఎస్ మేనిఫెస్టోను విడుదల చేసి హుస్నాబాద్ బిఆర్ఎస్ సభ వేదికగా ఎన్నికల సమరానికి సమరశంఖం ఊదారు. కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసిన ఆశావాహులకు కొంత ఊరట కలిగించే విధంగా బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రకటన రోజే కాంగ్రెస్ అధిష్టానం 119 నియోజకవర్గాలకు మొదటి విడుతలో 55మంది అభ్యర్థులను ప్రకటించగా అందులో ఓరుగల్లులో నలుగురు అభ్యర్థులకు మాత్రమే మొదటి లిస్ట్‌లో అవకాశం కల్పించింది. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో మొత్తం 12 అసెంబ్లీ స్థానాలు ఉండగా అందులో నర్సంపేట దొంతి మాధవరెడ్డి, ములుగు ఎమ్మెల్యే సీతక్క, భూపాలపల్లి గండ్ర సత్యనారాయణరావు, స్టేషన్ ఘన్‌పూర్ సింగారపు ఇందిరాలను ఖరారు చేయగా మరో 8 స్థానాలను పెండింగ్‌లో పెట్టడంతో కాంగ్రెస్ సీనియర్ నేతలు సైతం కంగు తిన్నారు. కాగా ఆయా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ క్యాడర్ అయోమయంలో పడింది. ఆయా నియోజకవర్గాల్లో ఇద్దరు లేక ముగ్గురు పోటీ పడుతుండటంతో ఎవరికి టికెట్ కేటాయించాలి, ఎవరిని ఒప్పించాలనే పనిలో కాంగ్రెస్ అధిష్టానం తలమునకలైనట్లు తెలుస్తోంది. కాగా బుధవారం 18 వరకు రెండవ విడుతలో ఒకేసారి మిగతా స్థానాలను అదిష్టానం ప్రకటించనున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ ఆరు గ్యారంటీల హామీలతో గడప గడపకు ప్రచారం చేస్తుండగా ఆరు గ్యారంటీలకు దీటుగా బిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలను రెట్టింపు చేస్తూ మరికొన్ని కొత్తవాటిని కేసిఆర్ మేనిఫెస్టోలో చేర్చి బిఆర్ఎస్ పార్టీ శక్తివంచన లేకుండా కృషి చేయాలని గులాబీ బాస్ సీఎం కేసిఆర్ అభ్యర్థులకు, గులాబీనేతలకు దిషా నిర్దేశం చేశారు. కాగా బిజెపి పార్టీ సైతం ఎన్నికల మేనిఫెస్టోతో పాటు అభ్యర్థిని ప్రకటించడానికి సిద్ధమవుతుంది.మరి ఓరుగల్లు ఓటర్లు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారో వేచి చూడాల్సిందే.

# ఓటు అడిగే హక్కు నాకే ఉంది

**గత హామీలకు కేసీఆర్ పంగనామం పెట్టి...కొత్త వాటికి పోతుండు**

**మాజీ ఎమ్మెల్యే,బిజెపి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్**

**నేడు పున్నేలు సత్యం గార్డెన్‌లో నియోజకవర్గ స్థాయి సమావేశం**

ఐనవోలు,ప్రభాతవార్త

వర్ధన్నపేట నియోజకవర్గంలో ఓటు అడిగే హక్కు నాకు మాత్రమే ఉందని,అరూరి రమేష్,కేఆర్ నాగరాజులకు లేదని మాజీ ఎమ్మెల్యే,బిజెపి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు అడ్డగట్ల రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొమి దేళ్ల బిఆర్ఎస్ పార్టీ పాలలో ఇచ్చిన గత హామీలు నెరవేర్చని కేసీఆర్ మళ్లీ కొత్త హామీలు ప్రవేశపెట్టి మరో సారి రాష్ట్ర ప్రజలను మోసం చేసి అధికారంలోకి రావాలని చూస్తున్నారని విమర్శించారు. రూ.16వేలకోట్ల మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ చేతిలో పెడితే తొమ్మిదేళ్ల పాలనలో రూ.3లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని దుయ్యబట్టారు.దళితులకు డబుల్‌బెడ్ రూం,మూడు ఎకరాల భూమి ఇవ్వని బిఆర్ఎస్ మళ్లీ దళితబంధు పథకంలో ఐదు గుంటలు పంచుతూ విభజించి పాలిస్తున్నారని విమర్శించారు.అక్కడ కేసీఆర్ తన కుటుంబానికిఉద్యోగాలు కల్పిస్తుంటే ఇక్కడ ఎమ్మెల్యే అరూరి రమేష్ తన కుటుంబానికి ఉద్యోగాలు పెట్టు కున్నాడని ఆరోపించారు. ఐనవోలు, పర్వతగిరి, హంటర్ రోడ్డు,హైదరాబాద్ వెళ్లే రహదారిలో కమర్షియల్ బిల్డింగ్‌లు నిర్మించుకుని తరతరాలకు సరిపడ ఆస్తులు పోగు చేసుకోవడమే తప్ప ఎమ్మెల్యే అరూరి రమేష్ వర్ధన్నపేట నియోజక వర్గంలో అభివృద్ధిచేయలేదన్నారు.కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజక వర్గంలో అభివృద్ధి చేశానన్నారు.రాబోయే ఎన్నికల్లో వర్ధన్నపేటలో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని దీమావ్యక్తం చేశారు.నేడు పున్నేలు క్రాస్‌రోడ్డు సత్యం గార్డెన్‌లో నిర్వహించే నియోజకవర్గ స్థాయి బూత్ స్థాయి అధ్యక్షులు,శక్తికేంద్రలు,మండల అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు,రాష్ట్ర నాయకులతో మధ్యాహ్నం 3గంటలకు సమావేశం నిర్వహి స్తున్నట్లు చెప్పారు.సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవరెడ్డి,రాష్ట్ర నాయకులు బన్న ప్రభా కర్,ఖమ్మం జిల్లా ఇంచార్జీ తిలక్,హన్మకొండ జిల్లా కోశాధికారి బొల్లేపల్లి మహేశ్వర్‌గౌడ్,ఓబిసి మోర్చ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌పటేల్, శక్తికేంద్రం ఇంచార్జీ మోడెమ్‌మహేందర్,ఐజ్జగిరి శివ,శ్రీను, సీనియర్ నాయకులు ఆడెపు భాస్కర్ తదితరులు ఉన్నారు.



# విద్యుత్ షాక్‌తో ఒకరు మృతి

**ఒకరి పరిస్థితి విషమం**

మంగపేట అక్టోబర్15, ప్రభాతవార్త



మంగపేట మండలంలోని భోరునర్సాపురం, సంఘంపల్లి గ్రామంలో జరిగిన విద్యుత్ షాక్ సంఘటనలు చోటు చేసుకున్నాయి. మండలంలోని భోరునర్సాపురం గ్రామానికి చెందిన దుర్గం సత్యం(52) మృతి చెందారు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు దుర్గం సత్యం తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి మోటరు వైరు సరిస్తున్న క్రమంలో విద్యుత్ షాక్‌కుగురై అక్కడికక్కడే మరణించినట్లు వారు పేర్కొన్నారు. అదే విధంగా మండలంలోని సంఘంపల్లి గ్రామంలో స్థానిక గ్రామ పంచాయితీ కార్యదర్శి నర్సింహారావు అనే ప్రైవేటు ఎలక్ట్రీషన్‌ను తీసుకువచ్చి విద్యుత్ స్థంబాలకు విద్యుత్ దీపాలను లైట్లు అమర్చడానికి తీసుకు వచ్చాడు ఎలోసీ తీసుకుని లైట్లు అమర్చుతుండగా సమన్వయం లోపంతో వేరే వ్యక్తులు తెలియకుండా విద్యుత్‌ను ఆన్ చేయడంతో షాక్ తగిలి క్రింద పడగా అతడిని స్థానిక వైద్యశాలకు తరలించారు.

# రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి పూజలు



నెక్కొండ, అక్టోబర్ 15, ప్రభాతవార్త మండల కేంద్రంలో గల శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు కన్నులపండుగగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఆదివారం అమ్మవారిని బాలత్రిపుర సుందరి దేవి అలంకరణలో అలంకరించి పూజలు చేశారు. అమ్మవారి ఉత్సవ మూర్తికి పంచామృతా భిషేకాలు నిర్వహించడంతో పాటు ఆలయంలో కొలువు దీరిన దేవతా మూర్తులకు విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రీ, వేద పండితులు బూరుగుపల్లి శ్రావణశాస్త్రీ ఆధ్వర్యంలో గణపతి పూజల, పుణ్యావాహచనం, నవగ్రహ పూజ, సర్వతోభద్ర మండల పూజలు నిర్వహించిన అనంతరం బాలత్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారిని కొలిచి పూజలు చేశారు. ఈ పూజావేడుకల్లో ధర్మారెడ్డి వెంకటరమణ, గడ్డం సూరయ్య, విజయ, అయిలా విజయ్ సరస్వతి, మాలదారులు చిన్నూరి కార్తిక్, గుండెబోయిన వెంకటేష్, శ్రీరంగం పవన్, దుగ్యాల అఖిల్, పొట్లపల్లి సురేష్, సోమ సత్తిరెడ్డి, తాళ్లపెల్లి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బిజెపి నేత పరామర్శ

గంగారం, అక్టోబర్ 15, ప్రభాతవార్త



మండలంలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన పెద్దమనిషి అల్లెం కాంతారావుదొర ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ స్థానిక ఆ పార్టీ నాయకులతో కలిసి ఆదివారం పరామర్శించారు. కాంతారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ పెద్దలతో కలిసి మాట్లాడారు. ఈ ఎన్నికల్లో బిజెపి గెలుపుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు జనగం వెంకన్న, భూక్య జవహర్‌లాల్, అల్లె జనార్ధన్, భూపతి తిరుపతి, బోడ నవీన్, చందా మహేష్, పూజారి రవి, సురేష్, రఘు, నరేష్, శివారం పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఉపాధి కల్పన

### మాజీ ఎమ్మెల్యే దొంతి



నల్లబెల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే యువతకు ఉపాధి కల్పన నూటికి నూరు శాతం లభిస్తుందని నరవ్సంపేట మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి సభ్యుడు దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సుమారు 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మోహన్, యూత్ అధ్యక్షుడు మర్రి నాగరాజు భూక్య మధుల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దొంతి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి కండువా కప్పి దొంతి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ నాడు భారత ప్రధాని ఇందిరాగాంధీ గరీబ్ హటావో పేరుతో దేశంలోని అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రపంచంలోనే భారతదేశానికి గుర్తింపు తెచ్చే విధంగా పరిపాలన కొనసాగించిందని ఆయన గుర్తు చేశారు. అదే తరహాలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ ప్రజా రంజకమైన పరిపాలన కొనసాగించేందుకు ముందుకు సాగుతుందని ఇది గమనించిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజలు కాంగ్రెస్ పార్టీ వూపు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, బీసీ సెల్ మండల కార్యదర్శి నల్లగొండ సుధాకర్, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు బేతి భరత్, మండల నాయకులు జంగిలి శంకరయ్య, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు దుగ్గిర నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారంజకంగా బిఆర్ఎస్ మేనిఫెస్టో



నల్లబెల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రజా రంజకంగా అవసరమయ్యే రీతిలో బిఆర్ఎస్ మేనిఫోస్టో ఉందని ఆ పార్టీ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్‌గౌడ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదివారం విడుదల చేసిన ఎన్నికల మేనిఫేస్టోను పురస్కరించుకొని మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు బాణాసంచా పేల్చి మిఠాయిలు పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌గౌడ్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు అందుతుందని ఇది గమనించిన రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి కేసిఆర్‌ను బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో మూడవ సారి రాభోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన స్పష్టం చేశారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించి మిఠాయిలు పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ క్యాక్రమంలో మాజీ ఎంపిపి బానోతు సారంగపాణి, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, గందె శ్రీనివాస్‌గుప్తా, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు, క్లస్టర్ ఇంచార్జిలు మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## సర్వజన సంక్షేమమే బిఆర్ఎస్ మేనిఫెస్టో

### దేశంలోనే గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్

### కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్




హన్మకొండ,ప్రభాతవార్త ప్రతినిధి

సర్వజన సంక్షేమమే బిఆర్ఎస్ మేనిఫెస్టో అని,దేశంలోనే గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ అన్నారు.బిఆర్ఎస్ ఎన్నికలమేనిఫెస్టో ప్రకటించిన సందర్భంగా కాళోజీ కళాక్షేత్రం వద్ద బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి సంబరాలు చేశారు.ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోసం కాకుండా ప్రజల సంక్షేమానికి ఉద్దేశించేలా మేనిఫెస్టో ఉందని అన్నారు.అన్ని వర్గాలకు అండగా బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ఉ ందన్నారు.ఇప్పటికే బిఆర్ఎస్ పాలనలో వేయికి పైగా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని దానితో పాటు 9ఏళ్లలో దేశంలోనే నెంబర్ వన్‌గా తెలంగాణ నిలిచిందన్నారు.కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందన్నారు.ఓరుగల్లు నగరం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు.బిఆర్ఎస్ పార్టీనిఆదరించి స్తానిక ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్‌ను గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు మామిండ్ల రాజు,మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్,నెక్కొండ కిషన్,డివిజన్ అధ్యక్షులు సుగుణాకర్‌రెడ్డి,రాజు,కోటేశ్వర్,అనిల్,నాయకులు రఘు, లక్ష్మణ ్,స్నేహిత్, శ్రీధర్‌రావు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చి..

## సోనియగాంధీకి బహుమతిగా ఇవ్వాలి

### ఏఐసిసి ఇంచార్జ్ రవీంద్ర ఉత్తమ్‌రావు దళ్వి




హన్మకొండ,ప్రభాతవార ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేజిక్కుంచుకుని తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియగాంధీకి బహుమతిగా ఇవ్వాలని ఏసిసి ఇంచార్జ్ రవీంద్ర ఉత్తమ్‌రావు దళ్వి అన్నారు.ఆదివారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన వరంగల్ పశ్చిమ నియోజకవర్గవిస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏసిసి ఇంచార్జ్ రవీంద్ర ఉత్తమ్ దళ్వి హాజరై మాట్లాడారు.గతంలో కాంగ్రెస్ పార్టీఅధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఎలా అదుకుందో ఇప్పుడు బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజలకు ఎం సంక్షేమ పథకాలు అందించిందో ప్రజలకు వివరించాలన్నారు.ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ పార్టీ హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే వాటిని తు ంగలో తొక్కుతుందన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీల స్కీంలను తక్షణమే అమలు చేస్తామని చెప్పారు.కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షురాలు శోభారాణి,కార్పొరేటర్లు తోట వె ంకటేశ్వర్లు,పోతుల శ్రీమాన్,ఏఐసిసి ఎస్‌సి డిపార్టుమెంటు నేషనల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్‌కుమార్,జిల్లా ఐఎన్‌టియుసిసి అధ్యక్షులు కూర వెంకట్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ,జిల్లాఓబిసి డిపార్టుమెంట్ చైర్మన్ బొమ్మతి విక్రం,జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్,జిల్లా యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అలువాల కార్తీక్,జిల్లా ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు పల్లకొండ సతీష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్‌యాదవ్,అంబేద్కర్ రాజు,జిల్లానాయకులు నాయిని లక్ష్మారెడ్డి, మహమ్మద్ అంకుష్,గుంటి స్వప్న.రహీమున్నిసాబేగం,భారతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

**మహాముత్తారం, అక్టోబర్15, ప్రభాతవార్త**

ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎంఎల్ఎ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మహాముత్తారం మండలంలో తెలంగాణ కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహాలక్ష్మి, రైతు భరోసా, గృహలక్ష్మి, ఇందిరమ్మ, యువ వికాస, చేయూత పథకంను అమలు చేస్తుందని ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో మండల అద్యక్షుడు సడవలి, జిల్లా ఫ్లోర్ లీడర్ లింగమల్ల శారదదుర్గయ్య, కోఆప్షన్ మెంబర్ నజీర్‌ఖాన్, పీఏసిఎస్ మాజీ చైర్మన్ ముక్కెర రాజబాబు, మండల ప్రధాన కార్యదర్శి మేకల



మల్లయ్య, నాయకులు గుంపుల రామయ్య, వేముల మదుకర్‌గౌడ్, కొండకర్ల అశోక్, లింగమల్ల రాజయ్య, మండెం ప్రసాద్, మార్క బాబు, పగే రాజయ్య, చకినాల రాజయ్య, లింగమల్ల మల్లేష్, గంధం లచ్చయ్య, పంగా బుచ్చయ్య, లింగమల్ల రాజు, బౌతు బాపు, జాడి బాపు, గుంపుల వెంకటేష్, పుట్టల దేవేందర్, కొండ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ

**కాటారం, అక్టోబర్15, ప్రభాతవార్త**

కాటారం మండలం ధర్మసాగర్ గ్రామంలో ఇటీవల మరణించిన కోడూరి మల్లయ్య కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సునిల్‌రెడ్డి ఆదేశాల మేరకు నాయకులు ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. మృత కుటుంబాన్ని పరామర్శించి బియ్యంను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, నాయకులు గడిపెల్లి రవి, షేక్ రవూఫ్ పాల్గొన్నారు.



# వెంకటాపూర్‌లో బిఆర్ఎస్ సంబురాలు

**బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో అద్భుతం**

**మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి**

**వెంకటాపూర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**

బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో అద్భుతంగా ఉందని వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో తాళ్లపాడు సెంటర్ వద్ద ఆ పార్టీ శ్రేణులు ఆదివారం బాణా సంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో 93 లక్షల మంది కుటుంబాలకు కేసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా పథకంలో రూ. 5 లక్షలు బీమా చెల్లిస్తామని ప్రకటిండం, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్దిదారునికి అన్నపూర్ణ పథకంలో సన్న బియ్యం పంపిణీ చేయడం, ఆసరా పెన్షన్‌లో 2016 నుండి 5016 రూపాయలకు పెంచడం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం రూ. 3016 చేసి, ఐదు



సంవత్సరాల కాలంలో 5016 రూపాయలు చెల్లింపు, దివ్యాంగులకు రూ. 4016 నుండి 6016 పెంపు, రైతు బందు ఎకరానికి రూ. 10 వేల నుండి రూ. 16 వేలకు పెంపు, పేద మహిళలకు నెలకు రూ. 3 వేలు అందించడం, అర్హులైన లబ్దిదారులకు రూ. 400 లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం మేనిఫెస్టోలో పెట్టినందుకు కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మాద్గుల రమేష్, ఎంపీటీసీ పోశాల అనిత వీరమల్లు, బిఆర్ఎస్ నాయకులు నర్ర భద్రయ్య, పుతిలి బాయి, చీకుర్తి మధు, బోయిని సదయ్య, బొచ్చు సమ్మయ్య, కొప్పుల అనిల్, రాజు నాయక్, మహేందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయండి

**దుగ్గొండి, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసే విధంగా నిరంతరం ప్రతి ఒక్కరు పాటుపడాలని నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో ఆదివారం యూత్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ నర్సంపేటలోని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అభివృద్ధి చేశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ బడుగు బలహీణ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తున్నారన్నారు. పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు ఉంటుందన్నారు. సర్పంచ్ పాశం పోశాలు, ఎంపిటిసి మోర్తాల రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు డా. రాజీరు, కందికొండ రాజు, చల్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన చల్లా



**కాటారం, అక్టోబర్15, ప్రభాతవార్త**

కాటారం డివిజన్ వి6 మీడియా జర్నలిస్ట్ పెండ్యాల రంజిత్ కుమార్ తండ్రి ఆనందం గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో భాదపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పీఏసిఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి పరామర్శించారు. ఆసుపత్రికి వెళ్లి ఆనందం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఆనందం త్వరగా కోలువాలని ధైర్యం చెప్పారు.

## గుడుంబా డెన్‌లపై పోలీసుల కన్ను



**మహాముత్తారం, అక్టోబర్15, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలంలోని నిమ్మగూడెం గ్రామపంచాయతి పరిధిలోని కమ్యూనిటి కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి గుడుంబా స్థావరాలపై దాడులు చేశారు. ఇందులో భాగంగా తడన్ల సారయ్య అనే వ్యక్తి ఇంటివద్ద సుమారు 800 లీటర్ల బెల్లం పానకం, గుడుంబా తయారీకి ఉపయోగించు బిందెలు, డ్రమ్ములు ఇతర సామాగ్రిని ద్వంసం చేశారు. అంతే కాకుండా ప్రతి ఇంటిని క్షుణ్నంగా తనిఖీ చేసి గ్రామంలో గుడుంబా తయారీకి దూరంగా ఉండాలని అలాగే బెల్టుషాపు నిర్వాహకులకు అక్రమంగా మద్యాన్ని అమ్మటం నేరమని దాన్ని నిరోదించాలని లేని యెడల కేసులు పెడతామని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగటం కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐతో పాటు సివిల్, సిఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల యూత్ అధ్యక్షులుగా గణేష్



**మహాముత్తారం, అక్టోబర్15, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలం మున్నూరుకాపు సంఘం యూత్ అధ్యక్షులుగా బండి గణేష్‌ను నియమించారు. మున్నూరుకాపు రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ చేతుల మీదుగా ఆదివారం చేతుల మీదుగా నియామక పత్రాలను అందుకున్నారు. తన నియామకంకు సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గాదర్ల అశోక్‌కు కాంగ్రెస్ సీటు ఖరారు..?

**అధికార పార్టీకి వణుకు**

**పరకాల నియోజకవర్గంలో ప్రకంపనలు**

పరకాల,ప్రభాతవార్త

మాజీ మావోయిస్టు నేత గాదర్ల రవి అలియాస్ ఐతు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో అధికార పార్టీకి వణుకు పుడుతున్నది.పరకాల నియోజకవర్గం నుండి బరిలో నిలిచేందుకు ఆయన సన్నద్ధమవుతుండడం ప్రకంపనలు సృష్టించి ంది.కొద్ది రోజుల్లోనే నియోజకవర్గంలో దృష్టి సారించి ప్రజా ఆశీర్వాదం కోసం ఐతు ప్రయతి ్నంచి సకె ్సస్ కావడం సంచలనం కలిగిస్తున్నది.జయశంకర్ జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన గాదర్ల అశోక్ కుటుంబ నేపథ్యంలో అంతా మావోయిస్టు పార్టీ సిద్ధాంతంలో కూడి ఉన్నది.గౌడ సామాజిక వర్గానికి చెందిన అశోక్ తల్లిదండ్రులు ఐదవ సంతానంలో చిన్నవాడు.రెండవ సోదరుడు గాదర్ల సారయ్య అలియాస్ ఆజాద్ ఎన్‌కౌంటర్‌లో చనిపోగా మరో సోదరుడు గాదర్ల రవి అలియాస్ గణేష్ కేంద్ర కమిటీ సభ్యుడిగా పని చేస్తున్నారు.దండకారుణ్య స్పెషల్ జోన్ కార్యదర్శిగా పని చేసిన అశోక్2016లో జనజీవన స్రవంతిలో కలిశారు.కొద్ది కాలంగా క్రియాశీల రాజకీయల వైపు అడుగులు వేశారు.తాను నమ్ముకున్న సిద్ధాంతాన్ని ప్రజలకు చేరవేసేందుకు పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీని వేదికగా ఎంచుకున్నారు.నియోజకవర ్గంలోని కాంగ్రెస్ సీనియర్లు అందరినీ కలుసుకుని నిర్ణయాన్ని ప్రకటించారు.మూడు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ చీఫ్ రేవంత్‌రెడ్డి సమక్షంలో అశోక్ కండువా కప్పుకున్నారు.భూపాలపల్లి నియోజక ్వర్గ ఇంచార్జీ పిసిసి సభ్యులు గండ్ర సత్య నారాయణరావు, వేం నరేందర్ రెడ్డి, ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆయనకు అండగా ఉన్నారు. అనతి కాలంలోనే అశోక్ చేరికతో నియోజక వర్గంలో విస్తృత చర్చ జరిగింది.కాంగ్రెస్ ద్వితీయ శ్రేణి నాయకుల్లో కార్యకర ్తల్లో ఉత్సా ్సహం రెట్టింపైంది.నియోజకవర్గంలో ఆయన సామాజిక వర్గానికి చెందిన నాయకులు కూడా అధిక సంఖ్యలో ఉండడం ఆయనకు కలిసి వస్తున్నది. అన్నివర్గాలు అశోక్ రాజకీయ ప్రస్తానానికి మద్దతిస్తున్నారు.అధికార బిఆర్ఎస్ పార్టీ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పోటీలో



ఉండగా ఆయనను దీటుగా ఎదుర్కొనేందుకు అశోక్ సరైన అభ్యర్థి అని ప్రజలు భావిస్తున్నారు.రెండు పర్యాయలు ధర్మారెడ్డి అధికారంలో ఉండి ప్రజలకు ఒరగబెట్టింది ఏమీలేదని దౌర్జన్యాలు దోపిడీలు పెరిగిపోయా యని పరకాల ప్రజలు విసిగేత్తారు.ఈ నేపథ్యంలో అశోక్ రాజకీయ ప్రవేశం పెను సంచలనం సృష్టిస్తున్నది.అయితే ఆదివారం నాడు కాంగ్రెస్ అధిష్టానం తొలిబాబితా విడుదల చేసినప్పటికీ పరకాలను హోల్డ్‌లో ఉంచింది.ఈ స్దానం నుండి కొండా మురళీదర్‌రావు టికెట్ కోసం దరఖాస్తు చేసుకోగా ఆయన సతీమణి కొండా సురేఖ తూర్పులో ఖరారు చేస్తున్నారు.దీంతో కొండా మురళీధర్‌రావు నియామకం ఆగిపోయినట్టేనని భావిస్తున్నారు.ఈ క్రమంలో గాదర్ల అశోక్‌ను పరకాలలో పోటీకి నిలపాలని అధిష్టానం యోచిస్తున్నట్లు తెలుస్తోంది.ఏదేమైనప్పటికీ పరకాల సెగ్మెంట్ నుండి గాదర్ల అశోక్‌కు టికెట్ ఇవ్వడం ఖాయమని అధికార పార్టీని ఢీకొట్టే సత్తా ఆయనకే ఉందన్న స్దాయిలో ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారు.

# హన్మకొండ వార్త

## పల్లాకు బీఫారం అందించిన కేసీఆర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జనగామ నియోజకవర్గం బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పల్లా రాజేశ్వర్‌రెడ్డిని పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ఇంతకుముందు ప్రకటించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో పల్లా రాజేశ్వర్‌రెడ్డికి సీఎం కేసీఆర్ బీ-ఫారం అందచేశారు.

## రాజునాయక్‌పై పోలీసుల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం



ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 15 ప్రభాతవార్త :

హైదరాబాద్ అశోక్‌నగర్‌లో ఆత్మహత్య చేసుకుని చనిపోయిన సోదరి ప్రవళిక అంత్యక్రియలలో వారి కుటుంబానికి న్యాయం చేయాలని స్థానిక గ్రామంలో ధర్నా నిర్వహిస్తున్న గిరిజన శక్తి వర్కింగ్ ప్రెసిడెంట్ కేయూ రాజునాయక్‌పై పోలీసులు చేసిన అత్యుత్సాహానికి రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. యూనివర్శిటీ ప్రాంగణంలో గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్‌నాయక్, ప్రధాన కార్యదర్శి విజయ్‌నాయక్, ఉపాధ్యక్షులు డాక్టర్ రాజారామ్‌నాయక్, ఇతర నాయకులు మాట్లాడుతూ స్థానిక సీఐ, ఎస్ఐలపై తగినచర్యలు తీసుకోవాలని వరంగల్ సీపీ, రాష్ట్ర డీజీపీని కోరుతున్నామని, రాష్ట్ర ప్రభుత్వం చెపుతున్న ఫ్రెండ్లీ పోలీస్ విధానం అంటే ఇదేనా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సామాన్యులకు రక్షణగా ఉండాల్సిన పోలీసులు ఈవిధంగా ప్రవర్తించడం వల్ల వ్యవస్థకే చెడ్డపేరు వస్తుందన్నారు.

## కొలువుదీరిన దుర్గాదేవి



తరిగొప్పుల, అక్టోబరు 15 ప్రభాతవార్త :

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తరిగొప్పుల మండల కేంద్రంలోని స్థానిక శివాలయంలో దుర్గామాతను భక్తులు ప్రతిష్ఠించారు. మొదటిరోజు అమ్మవారు బాలాత్రిపురసుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూజారి చెప్పాల సతీష్‌శర్మ కొండం మహేందర్‌రెడ్డి, ఎడెల్లి రాకేష్‌రెడ్డి, తీగల వినేష్, ఉషాకిరణ్, అరుణ్‌రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేయూ విద్యార్థి జేఏసీ నాయకులపై దాడి హేయమైన చర్య

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 15 ప్రభాతవార్త :

ప్రవళిక అంతిమయాత్రలో పాల్గొన్న కేయూ విద్యార్థి జేఏసీ నాయకులపై దాడి హేయమైన చర్య అని, ఇది పిరికిపందల చర్య అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని కేయూ జేఏసీ నాయకులు ఖండించారు. ఆదివారం వారు విలేరుల సమావేశంలో మాట్లాడుతూ టీఎస్‌పీ ఎస్‌సీ పేపర్ లీకేజీ, గ్రూప్1 పేపర్‌రెండుసార్లు రద్దు, గ్రూప్2 పేపర్ వాయిదా వల్ల నిరాశకు లోనై ఆత్మహత్య చేసుకున్న నిరుద్యోగ విద్యార్థి ప్రవళిక కుటుంబానికి న్యాయం చేయాలని వారి స్వగ్రామంలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కేయూ జేఏసీ నేతలపై బీఆర్ఎస్ గుండాల దాడి



హేయమైన చర్య అన్నారు.కేయూ జేఏసీ నేతలపై దాడిచేసిన బిక్కోజిపల్లి గ్రామసర్పంచ్ ఎంపీపీ కటాభద్రయ్యలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలన్నారు. నాడు తెలంగాణ ఉద్యమంలో ఆత్మార్పణం చేసుకున్న యువకులు, విద్యార్థుల అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నేడు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆత్మహత్య చేసుకున్న ప్రవళిక అంతిమయాత్రలో ఎందుకు పాల్గొనలేదని, అలాగే వారి కుటుంబానికి ఎందుకు పరామర్శించలేదని దీనికి ఆయన సమాధానం చెప్పాలని డిమాండ్‌చేశారు. కేయూ జేఏసీ నేతలపై దాడి స్థానిక ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్‌రెడ్డి ప్రోద్బలంతోనే జరిగిందని, దీనికి వెంటనే ఆయన జేఏసీ విద్యార్థి నేతలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఒండునెలల్లో జరిగే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి కేసీఆర్‌పార్టీకి విద్యార్థి నిరుద్యోగులు తగిన బుద్ధిచెప్పి పార్టీని భూస్థాపితం చేసి ఓడించి తీరుతామన్నారు. కార్యక్రమంలో కేయూ జేఏసీ చైర్మన్ ఇట్టబోయిన తిరుపతియాదవ్, కేయూ జేఏసీ నేతలు వలీ ఉల్లాఖాద్రి, మేడ రంజిత్, ఇడంపాక విజయ్ కన్నా, మొగిలి వెంకట్‌రెడ్డి, బొట్ల మనోహర్, బందిగ రాకేష్, అరగంటి నాగరాజు, జగన్, వేణు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

రాయపర్తి, అక్టోబర్ 15, ప్రభాతవార్త

రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఆదివారం తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను సీఎం కేసిఆర్ విడుదల చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసిఆర్ చిత్రపటానికి ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్ పాలాభిషేకం చేసి మిఠాయిలు పంపిణి చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, జిల్లా పార్టీ నాయకులు వనజరాణి, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండి నయీమ్, గబ్బెట బాబు, ఉండటి సతీష్, మార్గం సారంగం, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోతు జాజునాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు, రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య, సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రెంటల గోవర్ధన్‌రెడ్డి, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ ఉస్మాన్, సర్పంచ్‌లు లేతాకుల సుమతియాదవరెడ్డి, గాదె హేమలత, రవీందర్‌రెడ్డి, గజావెల్లి అనంతప్రసాద్, జగన్, పార్టీ నాయకులు చందునాయక్, యూత్ నాయకులు సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, బల్లెం శేఖర్, ఎండీ మోహినోద్దిన్, బాలునాయక్, ఐత రవి, ప్రవీణ్, కృషకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎన్నికల సమన్వయ కమిటీలోకి వెంకన్న

**బిఆర్ఎస్‌లో చేరిన రోజునే శ్రీనివాస్ రెడ్డి ప్రకటన**

**ములుగు, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** ములుగు నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులుగా కోళ్ల వెంకన్నను నియమిస్తూ ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జీ, ఎమ్మెల్సీ పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. టిడిపి నుండి బిఆర్ఎస్‌లో కేటిఆర్ సమక్షంలో చేరిన కొద్ది సమయంలోనే ఆయనను సమన్వయ కమిటీ సభ్యులుగా నియమించారు. బిఆర్ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి విజయానికి కృషి చేయాలని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కాగా తనపై ఉన్న నమ్మకంతో కమిటీలోకి తీసుకున్నందుకు వెంకన్న కృతజ్ఞతలు తెలిపారు. తనపై బిఆర్ఎస్ పార్టీ ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టి భారీ మెజార్టీతో నాగజ్యోతిని గెలిపించుకుంటామని పేర్కొన్నారు.

# నకిలీ విత్తనాలతో 180 ఎకరాల్లో పంట నష్టం

**స్పందించని మైకో కంపెనీ**

పరకాల,ప్రభాతవార్త

పరకాల పట్టణంలో అయ్యప్ప ట్రేడర్స్ షాప్‌లో మైకో కంపెనీకి చెందిన విత్తనాలు ఖరీదు చేసి విత్తగా అవి ఎదుగుదల నష్టం చేశాయని నడికూడ మండలానికి చెందినరైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం పరకాలకు తరలి వచ్చిన ఆ రైతులు ట్రేడర్స్ యజమానిని నిలదీయగా కంపెనీ వారికి తెలియజేశానని చెప్పడంతో ఆ



రైతులు విలేకరులతో తమ గోడు వెళ్లబోసుకున్నారు.సుమారు 180 ఎకరాల్లో మైకో కంపెనీకి చెందిన విత్తనాలు వేయడం జరిగిందన్నారు.ఆ మొక్కలను తల్లి వేరు లేదనికేవలం పిల్లవేరుతో మాత్రమే బతికి ఉన్నాయన్నారు.సదరు మైకో కంపెనీ నుండి తమకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో కొక్కిరాల శ్రీధర్ రావు,శ్రీనివాస్‌రావు, సతీష్‌రావు, ప్రకాష్‌రావు, శ్రీనాధరావు, కిరణ ్‌రావు, రవీంద్రరావు, ఐలయ్య, రవీంద్రరావు,వేణు,కుమార్,రాజారం పాల్గొన్నారు.

# అధికారులు ఆదేశాలు జారీ చేసినా ఆగని నిర్మాణ పనులు

**నర్సంపేట,అక్టోబర్ 15, ప్రభాతవార్త**

నాటి, నేటి అధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికి వరంగల్ రోడ్డులోని 702 సర్వే నెంబర్‌లో ఇంటి నిర్మాణం యదేచ్ఛగానే కొనసాగుతుంది. 2011లో అప్పటి జిల్లా జాయింట్ కలెక్టర్ వాకాటి కరుణ నర్సంపేటలో ప్రభుత్వ భూములను గుర్తించి హద్దులను సైతం ఏర్పాటు చేసిన క్రమంలో వరంగల్ రోడ్డు ప్రధాన రహదారిని ఆనుకొని 702లోని ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాన్ని గుర్తించి ఇంటి నిర్మాణాన్ని ఆపాలని అట్టి నిర్మాణమైన ఇంటిని రెవిన్యూ అధికారులు వాడుకోవాలని చెప్పారు. అప్పుడు భూ యజమాని తాత్కాళికంగా పనులు నిలిపి వేశారు. కొంత కాలం తర్వాత మళ్లీ నిర్మాణ పనులు చేయించేందుకు యత్నించారు. అప్పుడు సైతం అధికారులు అడ్డుకున్నారు. కాగా ఇట్టి ఇంటిని భూ యజమాని అని చెప్పుకుంటున్న వ్యక్తి ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న ఓ ఉద్యోగికి బదలాయించారు. ఈ క్రమంలో ఇంటి నిర్మాణం కోసం హైకోర్టును ఆశ్రయించగా ప్రభుత్వం తరుపు రెవిన్యూ అధికారులు సైతం



కోర్టును ఆశ్రయించగా అట్టి భూమి ప్రభుత్వానిదే అని హైకోర్టు చెప్పడంతో తీర్పు ఇవ్వడంతో మరి కొన్ని సంవత్సరాలు నిర్మాణాన్ని నిలిపి వేశారు. పాత అధికారులు పోయి కొత్త అధికారులు వస్తుండటంతో నిర్మాణదారులు అధికారులను మచ్చిక చేసుకోవడమే కాకుండా స్థానిక ప్రజా ప్రతినిధులను సైతం మచ్చిక చేసుకొని ఇంటి నిర్మాణం చేపడుతున్నట్లు పలు ఆరోపణలు వసున్నాయి. ఈ క్రమంలో ప్రస్తుత మున్సిపల్ కమీషనర్ వెంకటస్వామి ఇంటి నిర్మాణానికి సంబందించి మున్సిపాలిటి నుంచి ఎలాంటి అనుమతులు లేవని వారం రోజుల్లో ఇంటికి సంబందించిన డ్యాకుమెంట్లు సమర్పించాలని అప్పటి వరకు నిర్మాణ పనులు నిలిపి వేయాలని నోటీసులు ఇచ్చారు. అయినప్పటికి నిర్మాణదారులు యదేచ్ఛగా పనులను జరుపుతూనే ఉన్నారు. 2011లో కలెక్టర్ స్థాయి అధికారి ఇట్టి భూమి ప్రభుత్వానిదే అని హైకోర్టు సైతం అది ప్రభుత్వ భూమే అని ప్రస్తుత అధికారులు సైతం నిర్మాణానికి అనుమతులు లేవని నోటీసులు జారి చేసినప్పటికి ఎవరికి బయపడకుండా నిర్మాణం జరుగుతుందంటే తాను ప్రభుత్వ ఉద్యోగిని అనే భరోసానా లేక అధికార పార్టీ నాయకులు ఇచ్చిన భరోసానో తెలియడం లేదు. ఎవరు చెప్పినా వినకుండా ప్రభుత్వ భూమిలో యదేచ్ఛగా నిర్మాణం చేపడుతున్నారంటే ఇక ఆ అక్రమ నిర్మాణాన్ని అడ్డుకునేదెవరో అని పట్టణ ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్థానిక రెవిన్యూ అధికారులు మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోకుంటే యదేచ్ఛగా నిర్మాణ పనులు కొనసాగే పరిస్థితులు కొనసాగుతున్నాయి.

# నర్సంపేట వార్త

## ఎస్టీను ఆదుకున్నది కాంగ్రెస్: దొంతి

**నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త**



ఎస్టీ కుటుంబాలకు గతంలో రెండు ఎకరాల భూమిని కేటాయించి ఉండడానికి నివాసాన్ని ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం నర్సంపేట పట్టణానికి చెందిన 60 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎడ్ల ప్రతాప్‌రెడ్డి, రచ్చ శ్రీను, అప్పల శ్రీకాంత్, గుర్రం వెంకన్న, రాయరాకుల శ్రీను ఆధ్వర్యంలో ఏఐసిసి సభ్యులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో కూడా ఎస్టీ కుటుంబాలు కోరుకున్న విధంగా పక్కా ఇండ్లు నిర్మాణంతో పాటు వారి అభివృద్ధిని చూసి ఆదుకోబోయేది కూడా కాంగ్రెస్ పార్టీనే కొంత మంది బీఆర్ఎస్ నాయకులు స్థానిక లీడర్లమని చెప్పుకుంటూ తిరుగుతూ ఎస్టీ కుటుంబాలకు భయభ్రాంతులకు గురి చేస్తే ఖబర్ధార్, ఎస్టీలను బయపెట్టాలని చూస్తే బయపడేవారు కాదన్నారు. ఎస్టీ కుటుంబాలకు పూర్తిగా అండగా నేనుంటానన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, మాజీ మార్కెట్ చర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపాలిటి ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి, కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌నగర్ అభివృద్ధిలో శూన్యం

**నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

నర్సంపేట ఎమ్మెల్యేగా పెద్ది సుదర్శన్‌రెడ్డి పదవి చేపట్టి ఐదేళ్లయినా పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్ అభివృద్ధిలో మాత్రం శూన్యంగానే మిగిలిపోయిందని కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలిచి 5ఏళ్ళయిన రోడ్డు వేయిస్తానని హామి ఇచ్చి ఐదేళ్లయినా రోడ్డు వేయకపోగా ఒక్క ఇల్లు కాదు కదా కనీసం పాయకాన కూడా నిర్మించలేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెడుతూ కొత్త కొత్త పథకాల పేరుతో ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండి బిఆర్ఎస్ పార్టీని స్థానిక ఎమ్మెల్యేను ఓడించి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి దొంతి మాధవరెడ్డిని గెలిపించాలన్నారు. తెలంగాణలో ఇందిర్మ ప్రభుత్వం రాభోతుందని తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు చేతి గుర్తుకు మద్దతుగా ప్రజలందరు నిలవాలని ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడగానే సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు సాంబయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి,



మహిళ అధ్యక్షురాలు నూనె పద్మ, మైనార్టీ సెల్ నాయకులు పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగంగౌడ్, పట్టణ కార్యదర్శి గొర్రె నవీన్, నాంపెల్లి వెంకటేశ్వర్లు, 23, 22 డివిజన్ల అధ్యక్షులు పెద్దపల్లి శ్రీనివాస్, కోయ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రతన్‌కుమార్, నేదునూరి రాజు, 12వ డివిజన్ ప్రెసిడెంట్ సంతోష్, యూత్ నాయకులు సాయి పటేల్, మహిళా నాయకులు బాణాల ప్రసన్న, దేశి లక్ష్మి, దేశి సందీప్, సుమన్‌సాయి, మోయిన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ప్రస్తావన లేని మేనిఫెస్టోను బహిష్కరించాలి

**నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

తెలంగాణ ఉద్యమకారుల ఊసే లేని బిఆర్ఎస్ మేనిఫెస్టోను బహిష్కరించాలన తెలంగాణ ఉద్యమకారుడు దండెం రతన్‌కుమార్ వాపోయారు. ఆదివారం బిఆర్ఎస్ విడుదల చేసిన మేనిఫెస్టోపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారుల త్యాగాలతో.. ఎందరో యువకుల వారి అమూల్యమైన భవిష్యత్తును అందకారం చేసుకొని వారి సమయాన్ని మొత్తం తెలంగాణ పోరాటం కోసం అహర్నిశలు శ్రమించి ఎన్నోలాఠీ దెబ్బలు ఎన్నో కేసులు ఎదుర్కొని భవిష్యత్తును కోల్పోయి



ఉద్యమకారులను బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ తన మేనిఫెస్టోలో ఉద్యమకారుల ప్రస్థావన లేక పోవడంతో అమరుల ఆత్మ గోషిస్తుంది. నిరుద్యోగుల, ఉద్యమకారులు, మేదావులు ఈ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు సిద్దం కావాలన్నారు.

## కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

**చెన్నారావుపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త**



మండలంలోని అక్కల్‌చెడ (కట్టాయపల్లి) చెన్నారావుపేట మండలం కేంద్రం నుండి బిజెపి, బిఆర్ఎస్‌కి రాజీనామా చేసి కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నూతనంగా పార్టీలో చేరిన వారిలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొంత సురేష్, యువజన నాయకుడు వనపర్తి శోభన్, కుమార్, జిడ్డీ ప్రవీణ్, పడిదం పవన్, గొడిశాల రాజుతో పాటు మరికొంత మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య గోపాల నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్‌యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సర్పంచ్ సిద్దెన రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, తూటి రమేష్, ఉపసర్పంచ్ బాణోతు వీరన్ననాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, నాయకులు భూక్య సురేష్, వీరునాయక్, కర్నాకర్‌రెడ్డి, పోలెపెల్లి బిక్షపతి, జోరు వీరయ్య, లక్క కుమారస్వామి, తేజావత్ శివ, పడిదం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# దొంతి గెలుపు ఖాయం

**నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

నర్సంపేట ఎమ్మెల్యేగా మరొకసారి గెలవడం ఖాయమని నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు అన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల తొలి జాబితాలలో నర్సంపేట నుండి దొంతి మాధవరెడ్డికి నర్సంపేట టికెట్ కేటాయించడాన్ని హర్షిస్తూ నర్సంపేట పట్టణ కేంద్రంలో నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, కాల్చి సంబరాలు చేసుకున్న నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మాజీ మార్కెట్ చర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపాలిటి ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి, కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ తదితరులు పాల్గొన్నారు.

### నెక్కొండలో...

ఆదివారం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల తొలి జాబితాలో నర్సంపేట నుండి దొంతి మాధవరెడ్డి నర్సంపేట టికెట్ కేటాయించడాన్ని హర్షిస్తూ నెక్కొండ మండల కేంద్రంలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ ఉపాధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ, జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్య తిరుమల్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



### చెన్నారావుపేటలో...

నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా దొంతి మాధవరెడ్డికి టికెట్ ఖరారు కావడంతో అధికార బిఆర్ఎస్‌కు ముచ్చమటలు పడుతున్నాయని మండల అధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల తొలిజాబితాలలో నర్సంపేట నుండి దొంతి మాధవరెడ్డికి నర్సంపేట టికెట్ కేటాయించడాన్ని హర్షిస్తూ మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో టపాసులు కాల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు లక్క రాజు, విజేందర్, కోల విజయ్, జెట్టబోయిన బద్రయ్య, హంస బద్రయ్య, కుండె రవి, పిట్టల విజయ్, పుప్పాల శ్రీను, రమేష్, ముత్యం రాజుపాల్గొన్నారు.

## అక్కల్‌చెడలో దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన

**చెన్నారావుపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త**



మండలంలోని అక్కలచెడ గ్రామంలో ఆదివారం దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టింప చేశారు. దేవిశరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా గ్రామంలోని నవయువ యువజ సంఘం ఆధ్వర్యంలో విగ్రహానిన ప్రతిష్టింప చేశారు. ప్రతియేట మాదిరిగానే ఈ ఏడాది సైతం యూత్ సభ్యులు వేడుకలు చేపట్టగా భక్తులు తరళివచ్చి దుర్గామాతను దర్శించుకున్నారు. అలాగే పూజల్లో పాల్గొని దుర్గాదేవికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ క్యాక్రమంలో యూత్ అధ్యక్షుడు సంకెళ్ల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు ఎస్కే కయాజ్, కార్యదర్శి పెద్దమ్మల సతీష్, కోశాధికారి బోనగిరి ప్రశాంత్, కొత్త శ్రీకాంత్, విజేందర్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## స్నేహితునికి కుటుంబానికి ఆర్థిక సహాయం



గోవిందరావుపేట ప్రభాతవార్త:
పదో తరగతి వరకు తమతో కలిసి చదువుకొని చిన్న వయసులో ఆకస్మికంగా ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. గోవిందరావుపేట మండలం పసర గ్రామానికి చెందిన మెడబోయిన వెంకటేష్, పసరలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2001-2002 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివారు. వెంకటేష్ ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందాడు అన్న విషయం తెలుసుకుని వారి వంతు సాయంగా బ్యాచ్ మిత్రులు రూ.45,516లు ఆర్థిక సహాయం అందజేశారు. వెంకటేష్ కుటుంబానికి భవిష్యత్తులో కూడా ఉండగా ఉంటామని ఆలేటి తిరుపతి, మొహమ్మద్ రబ్బానీ పాషా, పగడాల శ్రీకాంత్, నోముల రవి, ఈసం శ్రీకాంత్, తేజవత్ సుక్యా, రాజేందర్, ఆలేటి రాజు, సంజీవలు అన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడి

-30 లీటర్ల నాటు సారా స్వాదీనం, ముగ్గురు మహిళలపై కేసు సమోదు



గోవిందరావుపేట ప్రభాతవార్త:
మండలంలోని రంగాపూర్ చివర్లో పోలీసుల ఆధ్వర్యంలో, గుడుంబా స్థావరాలపై దాడిని జరిపి ముగ్గురు మహిళలపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై ఎస్కె మస్తాన్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ..ప్రభుత్వ నిషేధిత 30లీటర్ల గుడుంబాను విక్రయిస్తున్న ముగ్గురు మహిళలను అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే ఆదివారం ఉదయం ఎస్సై ఎస్కె మస్తాన్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు రంగాపూర్ గ్రామంలో గుడుంబా విక్రయిస్తున్నారు, అని సమాచారం రాగా వెంటనే వెళ్లి తనిఖీ చేయగా, రంగాపూర్ గ్రామానికి చెందిన నునావత్ సరోజన, వట్టం జయమ్మ, అజ్మీరా విజయ, 30లీటర్ల గుడంబా విక్రయిస్తూ పట్టుబడ్డారని, గుడుంబాను స్వాదీనం చేసుకున్నారు. నిషేధ మత్తు పదార్థాల విక్రయానికి సంబంధించిన చట్ట ప్రకారం నిందుతులను అదుపులోకి తీసుకొని స్థానిక ఎస్ఐ కేసులు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## దేవి నవరాత్రి వేడుకలు ప్రారంభం

-స్వర్ణ కవచాలంకృత దుర్గాదేవి

గోవిందరావుపేట ప్రభాతవార్త:
మండలంలోని పసర రామాలయంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రామాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో, పసర రామాలయంలో ప్రతిష్ఠించిన దుర్గామాత ఆదివారం మొదటిరోజు స్వర్ణ కావచాలంకృత దుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయా ప్రధాన అర్చకులు డింగిరి రంగాచార్యులు, సునీల్, హరీష్‌లచే, నవగ్రహాల గణపతి పూజహోమము మరియు అమ్మవారికి ఘనంగా పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం రామాలయ కమిటీ సభ్యులు సతీ సమేతంగా దుర్గామాత పూజా కార్యక్రమంలో పాల్గొని, కమిటీ వారు తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు.



# మండల సభ.. మూనాళ్ల ముచ్చటేనా..?

-ప్రజల దాహం తీర్చని భగీరథ నీళ్ళు
-ఏఈ పత్తా లేడు .. గ్రామాల్లో పట్టింపులేనట్లుగా పారిశుద్ధ్య పనులు
-మండల సభ జరుగుతుండగానే మధ్యలోనే కొందరు అధికారులు వెళ్ళిపోతున్న వైనం
-ఎంపీపీ, ఎంపీడీవోలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళకపోవడం గమనార్హం
-సర్పంచ్‌లు, ఎంపీటీసీలైన వచ్చామా .. పోయామా అనే చందంగా వ్యవహారం
-సమస్యలతో ప్రజలు పడుతున్న అవస్థలు -ఇప్పటికి నాలుగవ మండల సభ సమస్యలపై దృష్టి పెట్టేనా -రేపు సర్వసభ్య సమావేశం నిర్వహణ



మేడారం, ప్రభాతవార్త ::
గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు గాలికేనా ...? ఏమైనా పట్టించుకునేది ఉందా ..? సమస్యలను నాలుగు సర్వసభ్య సమావేశాల నుంచి సాగదీయడమేనా ..? పలు గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రేపు మంగళవారం నిర్వహించబోయే నాలుగవ సర్వసభ్య సమావేశం కానుంది. అధికారులను పెట్టేది ప్రజా సమస్యలను పరిష్కరించమని. కానీ ఇలా మండల ఆఫీసుకు వచ్చారా .. వెళ్ళారా .. అనే విధంగా వ్యవహరిస్తున్నారని పలు సంఘాల నాయకులు ధ్వజమెత్తుతున్నారు. గ్రామాల్లో త్రాగునీళ్ళు అందక దాహంతో ప్రజలు అలమటిస్తున్నారు. మిషన్ భగీరథ ఏఈ అయితే మండల సభకు వస్తారు. ముఖం చూపించి అయ్యగారు మంత్రాలు చదివిన విధంగా మెనిఫెస్టో చదివి వినిపిస్తారు. మధ్యలోనే లేచి అర్జెంటుగా వెళ్తున్నానని ఎంపీపీ, ఎంపీడీవోలు వెళ్ళమని తల ఊపగానే వెళ్తుండడం ఆనవాయితీగా మారింది. ఈయనకు తోడుగా మరొక ఏఈ కూడా ఇదే విధంగా వ్యవహరిస్తున్నారు. అడవి శాఖ, ఐటిడిఏ ఆర్ అండ్ బీ హైవే, ఐసీడీఎస్, ఐకేపీ తూ .. తూ .. మంత్రంగా చదవడం పరిపాటిగా మారింది. ఉద్యానవన శాఖ, ఆప్కారీ అధికారులు అసలు రావడమే లేదు. పోలీసు అధికారులు అయితే అసలు వచ్చుడే లేదు. వీళ్ళయితే మగమహారాజులు సమస్యలు ఈ విధంగా ఎవరికి వారే యుమునా తీరే అనే చందంగా ఉన్నాయి. పట్టించుకునేది ఎవరు అని ప్రశ్నిస్తున్నారు. గ్రామాల్లోకి వెళితే ముఖాలను కడిగేసే విధంగా ప్రజలు, వార్డు మెంబర్‌లు సిద్ధంగా ఉన్నారు. పోలింగ్ బూత్‌ల పరిశీలనకు వెళితే మాత్రం ఇంకా ఏమున్నదని వచ్చారు .. ప్రజలంతా చచ్చిపోయారా .. బతికే ఉన్నామని చూద్దామనుకుని వచ్చారా అని నిలదీస్తున్నారు. సమస్యలను సాగ దీయరాదు. సభ ముగిసే వరకు అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సభలోనే ఉండాలి ఈ విధంగా ఎంపీపీ, ఎంపీడీవో ఆదేశాలు ఇవ్వాలని అంటున్నారు. లేకపోతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించాలి. ఇదిలా ఉండగా సర్పంచ్‌లు, ఎంపీటసీలు, అధికారులను నిలదీయాల్సి ఉంటుంది. కానీ తాము సభలో ఎక్కడ నిలదీస్తే చేపట్టిన పనులకు రావాల్సిన డబ్బులు ఇవ్వరని, మౌనంగా కూర్చొని వెళ్తున్నారు. పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులైతే ఉన్నావా .. పోయావా అనే చందంగా మండల కేంద్రానికి వచ్చి కొద్ది సేపు ఉండి వెళ్తుండడం ఆనవాయితీగా మారిందంటున్నారు.

## బిఆర్‌ఎస్ మేనిఫెస్టోతో సెంచరీ ఫిక్సయింది

కేసిఆర్ మాటకు కట్టుబడి ఉండే వ్యక్తి
పథకాల రూపకల్పనలో దేశానికే రోల్ మాడల్
తెలంగాణ రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి



ములుగు, అక్టోబర్ 15, ప్రభాతవార్త :
బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కేసిఆర్ ప్రకటించిన మేనిఫెస్టో అద్భుతమని టిఎస్ రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి అన్నారు. కేసిఆర్ రూపొందించిన పేద ప్రజల మేనిఫెస్టో తో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్‌ఎస్‌కు వంద సీట్లు రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మొదటి ప్రభుత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టు, రెండో ప్రభుత్వంలో పాలమూరు ప్రాజెక్టును పూర్తిచేసి రికార్డు సృష్టించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రెండు ప్రాంతాల్లో నిర్మించిన అతి పెద్ద సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడానికి కోట్లాది రూపాయలు పెద్ద ఎత్తున వెచ్చించారని పేర్కొన్నారు. ఇకపై పూర్తిగా నిధులన్నీ అభివృద్ధికి, సంక్షేమానికి కేటాయించేలా కేసిఆర్ ప్రణాళిక రూపొందించారని ఆయన అన్నారు. కేసిఆర్ ప్రజల సంక్షేమానికి పాటుపడే వ్యక్తి, ప్రజల అవసరాన్ని బట్టి చెప్పినవి, చెప్పనివి కూడా చేపడుతున్నారని పేర్కొన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి బంగారు తెలంగాణ గా తీర్చిదిద్దడంలో కేసిఆర్ విజయం సాధించారని సతీష్ రెడ్డి తెలిపారు. అధికార దాహంతో కొన్ని పార్టీలు ఇష్టమొచ్చినట్టుగా, లెక్క పత్రం లేకుండా ఇస్తున్న హామీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. సంక్షేమ పథకాలు రూపొందించడంలో కేసిఆర్ దేశానికే రోల్ మాడల్ అని ఆయన తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సమగ్రాభివృద్ధికి దోహదపడేలా ఉన్న మ్యానిఫెస్టోను ప్రకటించిన కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## సమస్యలకు నిలయంగా ఐటిడిఏ..!

-ఐటిడిఏలో మొక్కల పెంపకం ఏది -ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఇంజనీరింగ్ అధికారులు -గీత దాటని గ్రీవెన్స్ సెల్ అర్జీల మతలబులు -పచ్చకాగితాలు ముట్టచెపితేనే ఫైల్స్ కదులుతాయట -తండ్రి చనిపోతే వారసత్వం ఫించన్ కోసం కొడుకు ఎదురుచూపులు -గిరిజన సంఘాల ఆరోపణలు



మేడారం, ప్రభాతవార్త :
గిరిజన అభివృద్ధి కోసం నెలకొల్పిన ఐటిడిఏ కార్యాలయం మాత్రం సమస్యలకు నిలయంగా మారిందని ఆరోపణలు వస్తున్నాయి. గ్రామాల్లో ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటాలని, పచ్చదనం పెంచాలని అధికారులు మాత్రం చెప్తున్నారు. కానీ ఐటిడిఏ ఆవరణలోనే మొక్కలు నాటిన దాఖలాలు లేవంటున్నారు. మొక్కల పెంపకాన్ని ఎందుకు చేపట్టలేదని సమస్యల పరిష్కారం కోసం ఐటిడిఏకు వచ్చిన గిరిజన ప్రజలు, ప్రజాప్రతినిధులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా పలు మండలాల్లో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టగా బిల్లుల కోసం ఆఫీసుకు వస్తే ఇంజనీరింగ్ అధికారులు ఇదిగో .. అదిగో అంటూ కాలయాపన చేస్తున్నారు. అంతేకాకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఏడాది కాలం క్రితం బాణాల పనులు, రోడ్ల పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌లు బిల్లుల కోసం వస్తే ఏఈ నుండి ఈఈ దాక అధికారులు కలవడం లేదని రోజుల తరబడి కాళ్ళకు చెప్పులు అరిగే విధంగా తిరగాల్సి వస్తుందని, ఐటిడిఏ ఆవరణలో చెట్ల కింద కూర్చొని తలపట్టుకుంటున్నారని గిరిజన సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా ఐటిడిఏ పరిధిలోని 26 మండలాల్లో ఆయా గ్రామాల్లోని రైతులు, మహిళా సంఘాలు, కాలేజీ విద్యార్థులు సమస్యల పరిష్కారం ఐటిడిఏ పీవో సోమ, మంగళ, బుధ రోజులు గ్రీవెన్స్ డేను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఆదివాసీలు ధరఖాస్తులు సమర్పిస్తే అధికారులు పరిష్కరించడం లేదని, నెలలు తరబడి వాటి మతలబు కూడా చెప్పడం లేదంటున్నారు. గ్రీవెన్స్ డే ఎందుకు పెట్టారని, గిరిజన సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. పనుల కోసం వచ్చిన కాంట్రాక్టర్‌లకు పచ్చకాగితాలు ముచ్చచెపితేనే ఫైల్‌లు కదులుతున్నాయని చర్చనీయాంశంగా మారింది. ఐటిడిఏ పరిధిలోని తాడ్వాయి మండలానికి చెందిన తాడ్వాయి, లింగాల గ్రామాలకు చెందిన ఇద్దరు వర్కర్‌లు ఐటిడిఏలో పనిచేస్తున్నారు. అనారోగ్యానికి గురై మూడు సంవత్సరాల క్రితం మృతిచెందారు. తండ్రి జీతం డబ్బులు కుమారులకు వారసత్వం కింద రావాల్సి ఉంది. డబ్బులు వచ్చేందుకు కావాల్సిన పత్రాలను సంబంధిత శాఖ అధికారికి సమర్పించుకున్నారు. అయినప్పటికి ఆరు నెలల కాలంగా ఇదిగో .. అదిగో అంటూ కాలయాపన చేస్తున్నారని ఎదురుచూపులతోనే కాలం గడిచిందని అంటున్నారు. తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పులిసె బాలకృష్ణ, మరికొందరు ఐటిడిఏ కార్యాలయం అధికారుల నిర్లక్ష్యంపై మాట్లాడుతూ ఇప్పటికైనా అధికారుల తీరు మారాలని అన్నారు. లేని యెడల ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

# ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతులకే పెద్దపీట



### -సబ్బండవర్గాల ఆశాజ్యోతి సిఎం కేసిఆర్
### -400లకే గ్యాస్ సిలిండర్

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్15, ప్రభాతవార్త*

రాష్ట్రంలోని సబ్బండ వర్గాలకు సిఎం కేసిఆర్ ఆశాజ్యోతిగా నిలిచారని మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం సిఎం కేసిఆర్ ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా పట్టణంలోని నెహ్రుసెంటర్‌లో బాణాసంచా పెల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.400లకే గ్యాస్ సిలిండర్, తెల్లరేషన్‌కార్డు ఉన్నవారందరికి సన్నబియ్యం, రైతుబంధు కింద మొదటి సంవత్సరానికి రూ.12వేలు, ప్రతి సంవత్సరం దశాలవారిగా రూ.వెయ్యి చొప్పున మొత్తం రూ.16వేలు అందజేస్తామన్నారు. ఆసరా పెన్షన్ మొదటి సంవత్సరం రూ.3016, దశల వారిగా రూ.500చొప్పున పెంచుతూ రూ.5వేలు ఇవ్వడం జరుగు తుందన్నారు. వికలాంగులకు రూ.4016నుండి దశల వారిగా 500పెంచుతూ రూ.6016 అందజేస్తామన్నారు. ప్రతి కుటుం బానికి రైతుభీమా తరహాలో సిఎం బంధు పేరుతో ప్రతి వ్యక్తికి రూ.5లక్షల కేసిఆర్ భీమా వర్తింపజేయనున్నట్లు తెలిపారు. దళితబంధు, బిసి బంధు యదావిదిగా ఇవ్వనున్నట్లు పెర్కొ న్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి కుటుంబంలో ఎదో ఒక రూపంలో లబ్ధి చేకూరిందని అన్నారు. సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టోతో ప్రతి పక్షాలకు ఏం చేయాలా దిక్కుతోచని స్థితిలో పడ్డారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సిఎం కేసిఆర్ సహాయ సహకా రాలతో మహబూ బాబాద్ నియోజక వర్గాన్ని సర్వాంగ సుంద రంగా తీర్చి దిద్దారని అన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు, దళితబంధు, బిసి బంధు నియోజకవర్గంలోని అర్హులందరికి అందజేసిన ఘనత శంకర్ నాయక్‌కే దక్కుతుందన్నారు. నియోజక వర్గంలోని ప్రతి తండాకు, గ్రామా నికి అద్దంలా మెరిసేలాగా రోడ్లను వేయించారని అన్నారు. ప్రతి గ్రామానికి త్రాగునీటి సమస్య లేకుండా చేశాడన్నారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు అండగా ఉండి మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మార్నేని వెంకన్న, వైస్ చైర్మన్ ఫరీద్, చిట్యాల జనార్ధన్, గద్దె రవి, కొండ్రు ఎల్లయ్య, గోపి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల ఆత్మహత్యను అపహ్యాం చేస్తే పుట్టగతులు ఉండవు

### -యూపీ ఎంపి డాలిశర్మ

*దుగ్గొండి, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

ఎంతో పట్టుదలతో చదివి గ్రూప్ టూ పరీక్షలు రాసి ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలనే లక్ష్యంతో హైదరాబాద్‌కు పోయి కోచింగ్ తీసుకుంటున్న ప్రవళిక ప్రభుత్వ అసమర్ధత వల్ల పరీక్షా వాయిదా వేయడంతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం ఆత్మహత్యను వక్రీకరించి అపహాస్యం చేస్తుందని ఇలాంటి ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని ఎఐసిసి మహిళా అధికార ప్రతినిధి ఉత్తరప్రదేశ్ ఎంపి డాలిశర్మ అన్నారు. ఆదివారం దుగ్గొండి



మండలం బిక్కాజిపల్లి గ్రామానికి చెందిన ప్రవళిక ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రవళిక చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించిన అనంతరం మాట్లాడుతూ మర్రి ప్రవళిక ఆత్మ హత్యను ప్రభుత్వం వక్రీకరిస్తూ నిరపరాదమైన ఆరో పణలు చేయడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధత వల్ల ఎంతో మంది నిరుద్యోగ యువతీ యువకులు వారి జీవితాలను నష్టపోతున్నారని అన్నారు. కనీసం పోటీ పరీక్షలు నిర్వ హించ లేని అసమర్ధ ప్రభుత్వం ఉండటం సిగ్గు చేటన్నారు. తన తప్పి దాన్ని కప్పి పుచ్చు కోవడానికి ప్రవళిక ఆత్మ హత్యను పక్కదారి పట్టించడమే కాకుండా సమా జాన్ని పక్కదోవ పట్టించే ప్రయత్నం చేయడం విడ్డూర మన్నారు. రాభోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ప్రవళిక కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించి వారి ఒకరికి ఉద్యోగం ఇప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామ న్నారు. ఈ సందర్భంగా పిసిసి ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డితో ప్రవళిక తల్లి దండ్రులు విజయ లింగ య్యలను ఫోన్‌లో పరామ ర్శించారు.



**మాదన్న ప్రవళిక కుటుంబానికి అండగా ఉండన్నా: రేవంత్‌రెడ్డి**

ప్రవళిక కుటుంబ సభ్యులను పరామర్శించడానికి ఏఐసిసి సభ్యులు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో డిల్లీ నుంచి వచ్చిన బృందం పరామర్శకు వెళ్లిన సంద ర్భంగా పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఫోన్‌లో ప్రవళిక తల్లి దండ్రులను పరామర్శిన అనంతరం దొంతి మాధవరెడ్డితో మాట్లాడుతూ మాధవన్న స్థానికంగా నువ్వే అక్కడ ఉంటావు కాబట్టి వారి కుటుంబానికి అండగా ఉండాలని కోరగా అందుకు మాధవరెడ్డి స్పందిస్తూ వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. అదేవిధంగా ఈ నెల 18న కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీలు రామప్పకు వస్తున్నందున ప్రవళిక తల్లిదండ్రులను రామప్పకు తీసుకొని వస్తే వారిని కల్పిస్తామన్నారు. అదేవిధంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి కేసిఆర్ విధానాల వల్లే ప్రవళిక ఆత్మహత్య చేసుకుందని వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ఆదు కుంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి స్పోక్స్ పర్సన్ రియాజ్, జిల్లా నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్‌రావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, పిసిసి సభ్యులు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు, నర్సంపేట మండల పార్టీ అద్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన దేవీశరన్నవరాత్రుల ఉత్సవాలు

*ఏటూర్‌నాగారం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*

ఏటూర్ నాగారం మండల కేంద్రంలో శ్రీ దేవి శరన్నవ రాత్రుల ఉత్సవాలు ఆదివారం ప్రారంభ మయ్యాయి. వివిధ ఆలయ కమిటీల వారు స్థానిక వైజంక్షన్ నుండి అమ్మవారిని ఆట పాటల నడుమ కోలాల నృత్యాలతో పుర వీధుల గుండా ఊరేగింపుగా మండపాల వద్దకు తీసు కొచ్చారు. స్థానిక రామాలయం, శివాలయం, సాయి బాబా ఆలయం మరియు స్టార్ యూత్ శ్రీ



వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో అమ్మ వారి మాలాదా రణస్వాములు, వేధ పండితుల మంత్రో శ్చరణలతో దేవీ మాత విగ్ర హాలను మండపాలలో కళశ స్థాపన చేసి భక్త జన సమూహంల నడుమ కన్నుల పండుగగా, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మొదటి రోజైన ఆదివారం అమ్మవారు బాలా త్రిపురు సుందరి



ఆలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. దేశి శరన్నవరాత్రుల సందర్భంగా ఆలయ కమిటీల వారు మండలాను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

## కురవి ఆలయంలో
# దేవి నవరాత్రులు ప్రారంభం

*కురవి, అక్టోబర్15, ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని భద్రకాళిసమేత వీర భద్రస్వామి ఆయలంలో దేవి నవ రాత్రి ఉత్సవాలను ఆలయ ఈవో సత్య నారాయణ ఆదివారం ప్రారంబి ంచారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రతిష్టించి పూజాదికార్యక్రమాలు నిర్వ హించారు. ఇందులో భాగంగా కలిష స్థాపన నిర్వహించారు. అనంతరం ఆలయ ఈవో దంపతులకు ఆలయ సాంప్ర దాయం ప్రకారం ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించి తీర్ధప్ర సాదాలు అందజేశారు. తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు జరుగనున్నట్లు తెలిపారు. అనంతరం ఈ నెల 22న దుర్గాష్టమి సందర్భంగా చండిహోమం, 23న విజయదశమిని పురస్కరించుకొని శమీ పూజా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్, రమేష్, రెడ్యాల శ్రీనివాస్, దుస్సకంటి విజయ్‌కుమార్, టి.పుణ్యమూర్తి, దేవరుప్పల శివుడు, అభిలాష్, ఆలయ సిబ్బంది రవి, సమ్మయ్య, జగన్, మహేష్, తిలక్, నవీన్, పలువురు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కురవి బస్టాండ్ సెంటర్‌లో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

**-మొద్దులగూడెంలో..**

కాగా మండలంలోని మొద్దుల గూడెంలో దేవినవరాత్రుల ఉత్సవాల సందర్భంగా బొడ్రాయి సెంటర్‌లో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్య క్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గండు వెంకటమల్లు, నరహరి, కొత్త వీరన్న, శ్యామల అశోక్, గాడిపెల్లి వీరన్న, శ్రీనాథ్, రాసమల్ల భరత్, కార్తీక్, మల్లయ్య, వీరేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా కేసిఅర్
# ఎన్నికల మెనిపెస్టో

*నర్సింహులపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త*



ముఖ్యమంత్రి కేసిఅర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మెనిపెస్టో రైతులకు ప్రాధాన్యత కల్పించడంతో అండగా ఉందని బిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్ అన్నారు. ఆదివారం కేసిఅర్ ప్రవేశపెట్టిన మెనిపోస్టో అన్ని వర్గాల ప్రజలకు అమోదయోగ్యంగా ఉందని మండల పార్టీ అధ్వర్యంలో బాణాసంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు. కేసిఅర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మెనిపెస్టోను ఇంటింటికి తీసుకెళ్తు విస్తృతప్రచారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అర్ఎస్ఎస్ మండల కోఆర్డీనేటర్ మదు సూదన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, నర్సింహారెడ్డి, వెంకన్న, శ్రీనివాస్ రెడ్డి, విజయ్, ఎంపి టీసిలు మదు, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్యే సీతక్క

*మంగపేట రూరల్ ప్రభాతవార్త:*



మంగపేట మండలం రమణక్కపేట గ్రామానికి చెందిన జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి, రమణక్కపేట గ్రామ సింగిల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ అమ్మ రమక్క మృతి చెందారని తెలిసి ఆదివారం ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆమె స్వగృహం వద్దకు వెళ్లి మృత దేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేయర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి

## పేదల సంక్షేమానికి పెద్దపీట ఈ మేనిపెస్టో
## కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి

*పోచమ్మ మైదాన్, అక్టోబర్ 15,ప్రభాత వార్త*

వరంగల్ మహానగరంలోని కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు ధూపం సంపత్ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ మేయర్ గుండు సుధారాణిని మర్యాదపూర్వకంగా కలిసి బతుకమ్మ,దసరా పండుగలకు కావల్సిన ఏర్పాట్ల గురించి మేయర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్పందించిన మేయర్ త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సిఎం కేసిఆర్ మేనిపెస్టో విడుదల చేసిన సందర్భంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదేశాల మేరకు కాశిబుగ్గ చౌరస్తాలో స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలు, దళితులకు ముఖ్యంగా అన్ని



వర్గాలకు మేలు జరిగేలా రాష్ట్రంలోని ప్రతి ఒక్క పేదలు తృప్తి చెందేలా మేనిపెస్టో ఉందన్నారు. సిఎం కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేందర్, ఓని స్వర్ణలత భాస్కర్, దసరా ఉత్సవ సమితి కన్వీనర్, మాజీ కార్పొరేటర్ బయ్యస్వామి, ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, దసరా పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి బాంబుల కుమార్, ఆర్టిఏ మెంబర్ గోరంటల మనోహర్, గుత్తికొండ నవీన్, ఓం ప్రకాశ్ కొలారియా, దుబ్బ శ్రీనివాస్, మార్టిన్ లూథర్, వేముల నాగరాజు, సిద్దోజు శ్రీనివాస్, గణిపాక సుధాకర్, మార్త అంజనేయులు కోట సతీష్, వలపదాస్ గోపి, రామ యాదగిరి, ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.






# నేటి ప్రజావాణి రద్దు

## బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

*పోచమ్మ మైదాన్, అక్టోబర్ 15, ప్రభాత వార్త*



జిడబ్ల్యు ఎంసి ప్రధాన కార్యాల యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని 16వ తేదిన రద్దు చేస్తున్నట్లు కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఒక ప్రకటనలో తెలి పారు. అధికారులు, సిబ్బంది ఎన్నికల విధుల్లో నిమగ్నమైనందున రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చేందుకు జిడబ్ల్యుఎంసి కార్యాలయానికి రాకూడదని కోరారు.

# పేదల, మహిళల సంక్షేమానికి పెద్దపీట

## బిఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల వరంగల్ తూర్పులో పెద్ద ఎత్తున సంబరాలు

*పోచమ్మ మైదాన్, అక్టోబర్ 15,ప్రభాతవార్త*

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్ధే లక్ష్యంగా, సంక్షేమ పథకాలకు చిరునామాగా నిలిచిన రాష్ట్రంగా సిఎం కేసిఆర్ తెలంగాణ నిలిపారు. ప్రజా సంక్షేమం, నిరుపేదల ఆర్థిక



అభివృద్ధే లక్ష్యంగా. మహిళల, పేద, మధ్య తరగతి ప్రజల జీవితాలు మార్చే విధంగా, కుల, మత బేధాలు లేకుండా అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా ఆదివారం బిఆర్ఎస్ మేనిపెస్టో విడుదల చేశారు. మహిళలకు సౌభాగ్య లక్ష్మి పథకం పేరుతో నెలకు రూ.3వేల గౌరవ వేతనం, ఇంటింటికి కేసిఆర్ బీమా.. ప్రతి ఇంటింటి ధీమాపేరుతో రూ.5 లక్షల బీమా, పెన్షన్ పెంపు, రూ.400కే గ్యాస్ సిలీండర్, ఆరోగ్యశ్రీ రూ.15 లక్షలకు పెంపు వంటికి పేద, మధ్య తరగతి వారికి, మహి ళలకు ఎంతో మేలు చేస్తా యని పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా వరంగల్ నగర అభివృద్ధి ప్రదాత, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదేశానుసారం ఆయా డివిజన్ల వారీగా కార్పొరేట్ల ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ



చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, గందె కల్పన నవీన్, బస్వరాజు కుమారస్వామి, కావటి కవిత, సురేష్ జోషి, రామ తేజస్విని, శిరీష్, బాలిన సురేష్, చింతాకుల అనిల్, సోమిశెట్టి ప్రవీణ్, వస్కుల బాబు, ముష్కమల్ల అరుణ సుధాకర్, పల్లం పద్మరవి, బోగి సువర్ణ సురేష్, ఉద్యమ నేత నీలం రాజ్‌కిశోర్, డివిజన్ల అధ్యక్షులు, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చీకట్లోనే బతుకమ్మ..

## అరకొరగా బల్దియా ఏర్పాట్లు ఇబ్బంది పడ్డ మహిళలు

*పోచమ్మ మైదాన్, అక్టోబర్ 15, ప్రభాత వార్త*



వరంగల్ మహానగరంలోని కొన్నిచోట్ల చీకట్లనే మహిళలు బతుకమ్మ ఆడి పాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. వరంగల్ 22వ డివిజన్ లోని తోట మైదానంలో శనివారం తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో కూడా చీకట్లో మహిళలు ఇబ్బంది పడ్డారు. రెండో రోజు ఆదివారం కూడా అవే తిప్పలు తప్పలేదు. వేడుకల్లో స్టేజీ వద్దనే ఫోకస్ లైట్లు, డిజె పాటలు మాత్రమే ఏర్పాటు చేశారు. తప్ప మైదానంలో ఉన్న హైమాక్స్‌లైట్లు సరిగ్గా వెలగకపోవడం వల్ల మహిళలు, వృద్ధులు, చిన్నారులు తిప్పలు పడ్డారు. ముఖ్యంగా తాగునీరు, షీమెబైల్ టాయిలెట్లు సదుపాయం ఏర్పాటు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడ్డారు. మహిళా పోలీసు సిబ్బంది లేపోవడంతో బతుకమ్మ ఆడేచోట పోకిరిలతో ఇబ్బంది పడినట్టు పలువురు మహిళలు వాపోయారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు, బల్దియా అధికారులు స్పందించి బతుకమ్మ ఆడేచోట్ల తగిన సౌకర్యాలు కల్పించాలని కోరారు.

# సీతక్క టార్గెట్‌గా జ్యోతక్క

## బిఆర్ఎస్ ప్రచారంలో అతిరథ మహారధులు
## కేసిఆర్ పథకాలే ప్రచారాస్త్రాలుగా ప్రజల్లోకి
## ఫైర్ బ్రాండ్ సీతక్కను ఓడించాలనేదే లక్ష్యం
## ప్రజల్లోకి వెలుతున్న బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి
## ములుగు బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపుకై పావులు కదుపుతున్న పోచంపల్లి, ఏరువా, కాకుల మర్రి







**ములుగు, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** ములుగు బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని ఎలాగైనా గెలిపించుకోవాలని ఆ పార్టీ అధిష్టానం ఉండటంతో టార్గెట్ సీతక్కగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన అతిరథ మహారధులు రంగంలోకి దిగారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ములుగు నియోజకవర్గ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన అభ్యర్థి జ్యోతక్క గెలుస్తుందా ? కాంగ్రేస్ పార్టీకి చెందిన అభ్యర్థి సీతక్క గెలుస్తుందా ? అనే విషయంపై ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు, ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ మృతి చెందడంతో జిల్లాలో బిఆర్ఎస్ పార్టీకి సరైనా నాయకుడు లేకుండా పోయింది. ఆ లోటును తీర్చేందుకు ఏటూరునాగారం డివిజన్ కేంద్రానికి చెందిన కాకుల మర్రి లక్ష్మణ్ రావును బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. ఆయన నియామకంతో ఇన్ని రోజులు స్తబ్ధంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ క్యాడర్‌లో ఊపొచ్చింది. కాంగ్రేస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే సీతక్క తన నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్ర రాజకీయాల్లో చురుకుగా ఉండటంతో ఆమెను ఎలాగైన ఓడించాలనే లక్ష్యంతో ఉద్యమ నేపథ్యం కలిగిన కుటుంబం నుండి వచ్చిన ప్రస్తుత ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతిని బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల షెడ్యూల్ రాకకు నెల రోజుల ముందే ప్రకటించారు. ములుగు బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలిపించుకునే దిశగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జీగా, ములుగు నియోజకవర్గంతో పాటు ములుగు మండలం బిఆర్ఎస్ ఇంచార్జీగా రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డిలను నియమించారు. ములుగు నియోజకవర్గ ఇంచార్జీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో ఓ వైపు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు, మరోవైపు రెడ్కో చైర్మన్ ఏరువ సతీష్ రెడ్డిలు బడే నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రూపొందించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ములుగు నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ మానిటరింగ్ చేస్తున్నారు.

అయితే ములుగు నియోజవర్గంలో కాంగ్రేస్ పార్టీ అభ ్యర్థిగా జనశక్తి నక్సలైట్‌గా ప్రజలకు సేవందించి, జనజీవన స్రవంతిలోకి వచ్చిన సీతక్కకు ఈ ప్రాంతంలో మంచి పట్టు ఉంది. నిత్యావసర వస్తువులు అందించి ఆదుకోవడం, ప్రజా సమస్యలపై పోరాటం చేయడం తన అస్త్రాలు గెలుపు ధీమాను వ్యక్తం చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి బరిలో నిలిచిన జ్యోతక్క తల్లిదండ్రులు బడే నాగేశ్వర్ రావు, రాజేశ్వరిలు అప్పటి పీపుల్ వార్ పార్టీలో ప్రజల కోసం తమ ప్రాణాలను అర్పించడం, ప్రస్తుతం తన బాబాయ్ బడే దామోదర్ మావోయిస్టు పార్టీలో కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. సీతక్కపై గెలుపొందాలంటే ఉద్యమ నేపథ్యం ఉన్న బడే నాగజ్యోతి సరైన వ్యక్తని, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్ ములుగులో జరిగిన బహిరంగ సభలో నాగజ్యోతిని ప్రకటించారు. అదే సామాజిక వర్గం నుండి వచ్చిన బడే నాగజ్యోతి సరైన వ్యక్తని, ఆదివాసీలలో ఆమె కుటుంబానికి ఉన్న మంచి పేరు ఆమెను గెలిపిస్తుందని బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఉంది. ఇదిలా ఉంటే ములుగు జిల్లాలో సుమారు 50 వేల ఓట్లు కలిగిన ములుగు మ ండలంపై సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి, ఆమె భర్త బిఆర్ఎస్ నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్ లు దృష్టి సారించారు. ఈ సారి ఎన్నికల్లో ములుగు నుండి బిఆర్ఎస్‌కు మెజార్టీ ఓట్లు సాధించి నాగజ్యోతి గెలిపించాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నారు. బడే నాగజ్యోతిని గెలిపించుకునేందుకు ఆదివాసీ సామాజిక వర్గం, మంగపేట మండలానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పొదెం క్రిష్ణ ప్రసాద్ రెండేళ్ల సర్వీసు ఉన్నప్పటికీ ముందస్తు రిటైర్మెంట్ తీసుకొని బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినప్పటి నుండి ఆదివాసీ నాయకులను, ఓటర్లను కలుస్తూ బిఆర్ఎస్ అభ్యర్థికి మద్ధతు తెలపాలని కోరుతూ ఏజెన్సీ ఏరియాలో విస్తృత ప్రచారం చేపడుతున్నారు. ఏదీ ఏమైనా ములుగు నియోజకవర్గంలో గెలుపోటములు విషయంలో ఉమ్మడి జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు.

జనగామ వార్త

# పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లాఎన్నికల అధికారి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయం, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయుటకు తగిన ఏర్పాట్లు సమకూర్చాలని రిటర్నింగ్ అధికారి రామ్మూర్తిని ఆదేశించారరు. పోలింగ్ కేంద్రాన్ని తనిఖీచేసి ర్యాంపు నిర్మించాలని కేంద్రంలో మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు అన్ని ఉన్నాయో లేవో తనిఖీ చేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో వసతులు సరిగా ఉన్నాయో తనిఖీ నిర్వహించి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ రిటర్నింగ్ అధికారి రామ్మూర్తి, డీఆర్‌డీవో పీడీ తదితరులు పాల్గొన్నారు.




## నవాబుపేట గ్రామంలో బూత్ కమిటీ ఎన్నిక

*లింగాలఘణపురం, అక్టోబరు 15 ప్రభాతవార్త :*

లింగాలఘణపురం మండలంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ఆదేశాల మేరకు జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నవాబుపేట గ్రామంలో బూత్ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, ఎంపీటీసీ తీగల సిద్దుగౌడ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నాగపురి రాములు, బూడిద రాజేశ్వర్‌గౌడ్, బోయిని రాజుగౌడ్, గోసుల శ్రీనివాస్, గ్రామం పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

*దేవరుప్పుల, అక్టోబరు 15 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలం పెద్దమడూరు, లకావత్‌తండా, తూర్పుతండా(డి) లకావత్ తండా, తూరుపెద్దతండా గ్రామాలనుంచి కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన ముఖ్యనాయకులు పెద్దఎత్తున ఆయా పార్టీలను వీడి బీఆర్ఎస్‌పార్టీ జిల్లా యువజన నాయకుడు ప్రముఖ పారిశ్రామికవేత్త బబ్బూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ అభివృద్ధి పితామహుడు సీఎం కేసీఆర్ అని, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న దార్శనిక పాలకుడని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం, గౌరవం ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరు పనిచేయాలని సూచించారు. పార్టీ బలోపేతంకోసం కృషిచేస్తున్న శ్రీకాంత్‌గౌడ్‌ను మంత్రి అభినందించారు. కార్యక్రమంలో పెద్దమడూరు సర్పంచ్ ఆకవరం సుజనా పెద్దారెడ్డి, ఎంపీటీసీ పానుగంటి గిరి, ఉపసర్పంచ్ మానుపాటి వెంకటేశ్, సీనియర్ నాయకుడు దివోజు కిశోర్‌కుమార్, గ్రామపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు బండారి రాములు, పోచంపల్లి కొండయ్య, గ్రామ యూత్ అధ్యక్షులు గొడిశాల శివ, యువజన నాయకులు పానుగంటి కృష్ణ, చంద్రగిరి సంపత్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం

*కొడకండ్ల, అక్టోబరు 15 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలో ఆదివారం మండలపార్టీ అధ్యక్షుడు సింధె రామోజీ ఆధ్వర్యంలో గులాబీ అధినేత, సీఎం కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసినందుకు హ్యాట్రిక్ విజయమే లక్ష్యంగా ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించారని ఈసందర్భంగా పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తంచేస్తూ సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో జ్యోతి రవీంద్రనాయక్, రాష్ట్ర ఈజీఎస్ సభ్యుడు అందె యాకయ్య, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పసునూరి మధుసూదన్, కమిటీ చైర్మన్ పేరం రాము, యూత్ అధ్యక్షులు దేశగాని సతీష్, ఎస్టీసెల్ అధ్యక్షుడు మంగ్యానాయక్, అన్నిగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, దేవస్థాన మార్కెట్ కమిటీల డైరెక్టర్లు, సంబంధిత మండల గ్రామపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌పార్టీలో చేరికలు

*కొడకండ్ల, అక్టోబరు 15 ప్రభాతవార్త :*



మండలంలోని ఏడునూతుల గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు వెలికట్ట వెంకన్న ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు గౌడ, యాదవుల, రజక, పద్మశాలి, మైనార్టీ, కుమ్మరిసంఘం, మున్నూరుకాపు, పేరుక, పూసలి, మాల,మాదిగకుల సంఘాలకు చెందిన నాయకులు అధికసంఖ్యలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. కార్యక్రమంలో కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్‌సురేష్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ నర్సయ్య, మండల సీనియర్ నాయకులు కీసర సునీల్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీనాయకులు నెమురుగొమ్ముల వెంగళరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూదిమెట్ల యాకేష్, మైనార్టీసెల్ మండల అధ్యక్షుడు కలీం, ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి అంజయ్య గ్రామయూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్నబోయిన వెంకన్న, కోట వెంకన్న, మండల ఉపాధ్యక్షుడు మహేందర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధర్మారం భిక్షపతి, వలబోజు రమేష్, నాగరాఉ, శ్రీను, శ్రీకాంత్, సోమన్న, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

*బచ్చన్నపేట, అక్టోబరు 15 ప్రభాతవార్త :*

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ గెలుపుకోసం ప్రతీ ఒక్క కార్యకర్త కృషిచేయాలని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు జంగిటి విద్యానాథ్ అన్నారు. ఆదివారం పడమటి కేశవాపురం గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడి ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికకు ముఖ్య అతిథిగా జిల్లాపార్టీ నాయకులు జంఇటి విశ్వనాథ్, మాజీ ఎంపీపీ ఆరగొండ పరుశరాములు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా గ్రామసర్పంచ్ గిద్దెల రమేష్, ఉపాధ్యక్షులుగా నిమ్మ అశోక్‌రెడ్డి, గంగరబోయిన సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా ఎర్రోళ్ల నర్సింహులు, యూత్‌కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షునిగా బండారి భాస్కర్, ఉపాధ్యక్షులుగా బైరి కరుణాకర్, గిద్దెల కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా కాయిత బాలవినయ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు చల్లా సంతోష్‌రెడ్డి, బొందుగుల శ్రీనివాస్‌గౌడ్, ఐలయ్యగౌడ్, మహ్మద్ అబ్బాస్, నిమ్మరాజిరెడ్డి, నిమ్మ భాస్కర్‌రెడ్డి,సుండు రవి, గిద్దెల రవి, బైన శ్రీను, పడాల మధు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో విడుదల పట్ల సంబరాలు

*తరిగొప్పుల, అక్టోబరు 15 ప్రభాతవార్త :*



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాబోయే ఎన్నికల ప్రణాళికను ఆదివారం విడుదల చేసిన సందర్భంగా మండలకేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి బాణాసంచా కాల్చి సంతోషం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ అన్ని గ్రామాల అధ్యక్షులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌నాయకుల సంబరాలు

*రఘునాథపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త :*



బీఆర్ఎస్‌పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా రఘునాథపల్లి మండలకేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వారాల రమేష్ అధ్యక్షతన పెద్దఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం మండలకేంద్రంలోని బస్టాండ్ వద్ద బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు బొల్లం అజయ్, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు మాజీ జడ్పీటీసీ మారజోడు రాంబాబు, నాయకులు నామాల బుచ్చయ్య, జేరిపోతుల మహేందర్, మల్కాపురం లక్ష్మయ్య, రంగు అంజయ్య, రేసుకుమార్, యాకూబ్, గైని శ్రీనివాస్, మల్యానాయక్, అన్వేష్, ఎడ్ల బాలరాజ్, కందుకూరి రాజు, జోగు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి ఇందిరకు శుభాకాంక్షలు తెలిపిన బాలరాజ్

*చిల్పూర్, అక్టోబరు 15 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండల బీసీసెల్ నాయకుడు కొందకోలు బాలరాజ్‌ను నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీకి ఎన్నుకున్నందున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిరను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా బాలరాజు మాట్లాడుతూ మండలపరిధిలో అధిక మెజార్టీతో గెలిచేందుకు కృషిచేస్తానని పేర్కొన్నారు.

# మేనిఫెస్టో విడుదలపై బీఆర్ఎస్‌పార్టీ సంబరాలు

*బచ్చన్నపేట, అక్టోబరు 15 ప్రభాతవార్త :*

బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో విడుదల, జనగామ నియోజకవర్గ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి బీఫామ్ తీసుకున్న సందర్భంగా ఆదివారం మండలకేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బీఆర్ఎస్ రైతుబంధు జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యఓఉడు బొడిగం చంద్రారెడ్డి, సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, పాక్స్ చైర్మన్‌పులిగిల్ల పూర్ణచందర్, యువజన నాయకుడు వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డితోకలిసి పెద్దఎత్తున బాణాసంచా కాల్చి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నివర్గాలకు న్యాయం, మేలుచేసే విధంగా మేనిఫెస్టో ఉందని, ప్రజాసంక్షేమంకోసం అనునిత్యం పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీని మూడవసారి ఆదరించి మళ్లీ అధికారంలోకి



తీసుకరావాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో నాయకులు బావండ్ల కృష్ణంరాజు, ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి, కొండి వెంకటరెడ్డి, గుర్రపు బాలరాజు, నరెడ్ల బాల్‌రెడ్డి, గంధమల్ల నరేందర్, ముసిని రాజు, వేముల బాలరాజు, మల్లవరం వెంకటేశ్వర్‌రెడ్డి, ఎండి.అజిమ్, ఫిరోజ్, కర్ణాకర్‌రెడ్డి, జిల్లాసందీప్, జంగిడి సిద్దులు, సురేష్ పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవితను కలిసిన ప్రభుత్వ విప్ రేగా

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 15 :*



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ నందు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా పినపాక నియోజవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా బీ ఫాం అందుకున్న రేగా కాంతారావు మర్యాదపూర్వకంగా కవితను కలిసినట్లు తెలిపారు.

## దసరా శరన్నవరాత్రి పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 15 :*



మణుగూరు మండలంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం మండలంలోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) నందు శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో చీఫ్ ఇంజనీయర్ బి.బిచ్చన్న దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మణుగూరు ఏరియా పీవీ కాలనీలో భక్తులు శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మణుగూరు పట్టణంలోని కాళీమాత అమ్మవారి ఆలయంలో మణుగూరు సీఐ ఏ.రమాకాంత్ ప్రత్యేక



పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల్లో అమ్మవారు ఈ నెల 23 వరకు ప్రత్యేక అలకంకరణల్లో దర్శనం ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

**-మణుగూరు సీఐ ఏ.రమాకాంత్**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 15 :*



మణుగూరు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ రమాకాంత్ తెలిపారు. ఆయన ఆదివారం పట్టణంలో పర్యటిస్తూ రోడ్డు పైకి వచ్చిన ప్రతి దుకాణం యాజమానిని కలిసి ట్రాఫిక్ నియంత్రణ చర్యలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరికి అర్థమయ్యే విధంగా పలు సూచనలు ఇచ్చి ట్రాఫిక్ నియమాలు పాటించకుంటే జరిమానాలు విధిస్తామని ఆయన తెలిపారు.

## కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 15 :*

ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో మణుగూరుకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించినట్లు కరాటే మాస్టర్, బ్లాక్ బెల్ట్ 3వ డాన్ కాశిమల్ల పద్మ ఆదివారం తెలిపారు. పద్మ, యామిని, పల్లవి, బ్లాక్ బెల్ట్ విభాగంలోనూ పల్లవి సైనీ, దర్పిత, దర్శిత, బ్రౌన్ బెల్ట్ విభాగంలోనూ, రిషిక, వర్షిని, సుగంధ, మిథుల శ్రీ, గ్రీన్ బెల్ట్ విభాగంలోనూ ధృవిక, ప్రద్యున్న, రేషాన్స్, రాబిన్, ముణేశ్వరీ, వైట్ బెల్ట్ విభాగంలో సహస్త్ర వారి వారి విభాగాల్లో బంగారు పతకాలు సాధించిచడంతో విద్యార్థులను మణుగూరు సీఐ ఏ.రమాకాంత్ అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**-మాజీ ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 15 :*



రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం అవుతుందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలంలోని రామానుజరవరం పంచాయతీ పరిధిలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి హైదరాబాద్, వరంగల్, చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్స్, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పాలకుర్తి వార్త

## ముదిరాజ్‌ల మండల కమిటీ ఎన్నిక

*చిల్పూర్, అక్టోబరు 15 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండ పరిధిలో వరలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో ముందిరాజ్ బండ ప్రకాష్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు నీల గట్టయ్య, నీల రాజు ఆధ్వర్యంలో మండలపరిధిలో మండల కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఈసందర్భంగా చిల్పూర్ మండల అద్యక్షులుగా లింగంపల్లికి చెందిన కండ్లుకోలు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా నీల రమేష్, బొల్లు భిక్షపతి, శాగ నగేష్, నియోజకవర్గ ఇన్‌చార్జిగా మల్కాపురం గ్రామానికిచెందిన అలుగు అశోక్, ప్రధాన కార్యదర్శిగా పోలు భిక్షపతి, సహాయ కార్యదర్శిగా చింతల శ్రీనివాస్, ముప్పిడి కుమార్, కోశాధికారిగా శ్రీనివాస్‌ను నియమించారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు మాట్లాడుతూ మండలంలో ముదిరాజ్ కులస్తులందరికి అందుబాటులో ఉంటు వారి సమస్యలు పరిష్కరించేందుకు కృచేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు జంగిడి కుమార్, కండ్లుకోలు బాలరాజు, పిట్టల కిష్టయ్య, వద్దుల కుమార్, మండలంలో ఉన్న శ్రీపతిపల్లి లింగంపల్లి, మల్కాపూర్, రాజవరం, చిన్నపెండ్యాల గ్రామాల ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌పార్టీ శ్రేణుల సంబరాలు

*దేవరుప్పుల, అక్టోబరు 15 ప్రభాతవార్త :*



మండలకేంద్రం జనగామ-సూర్యాపేట జాతీయ రహదారిపై బీఆర్ఎస్‌పార్టీ అధినేత కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టో పై మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేశం ఆధ్వర్యంలో కేసీఆర్, ఎర్రబెల్లి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి స్వీట్లుపంపిణీతో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మేనిఫెస్టో అన్నివర్గాల వారికి లబ్ధిచెందే విధంగా విడుదల చేశారని, ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి మంగళహారతులు పడతారని, ప్రతిపక్షాలు చెప్పే బూటకపు మాటలు నమ్మే రోజులు తెలంగాణలో పోయాయని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే చూసి ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకవస్తారని, నియోజకవర్గంలో మంత్రి దయాకర్‌రావు గెలుపు ఖాయమన్నారు. కార్యక్రమంలో చింతరవి, సుడిగెల హనుమంతు, ఇరుకుల సతీష్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# ఇచ్చిన హామీలను అమలు చేస్తాం

## అటవీ గ్రామాల్లో

## ప్రజాదీవెన యాత్రలో గండ్ర

**భూపాలపల్లిరూరల్, అక్టోబర్15, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను తప్పక అమలు చేస్తామని భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి నియోజక వర్గ ప్రజల ఆశీర్వాదం కోసం ఆదివారం ప్రజాదీవెన యాత్రలో భాగంగా భూపాలపల్లి రూరల్ మండలంలోని అటవీ గ్రామాలైన ఆజంనగర్ నుండి యాత్ర చేపట్టారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆజంనగర్, నాగారం, రాజీవ్‌నగర్, పంబాపూర్, నందిగామ, దీక్షకుంట, దూదేకులపల్లి, గొల్లబుద్దారం గ్రామాల్లో ప్రజాదీవెన యాత్ర కొనసాగింది. అంతకు ముందు రేగొండ మండలం కొడవటంచ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో పార్టీ



శ్రేణులతో కలిసి పూజలు చేశారు. ఆజంనగర్‌కు భారీ కాన్వాయ్‌తో డీసీసీ అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, మాజీ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు గాజర్ల అశోక్, రూరల్ మండలం పార్టీ అధ్యక్షుడు సుంకరి రాంచంద్రయ్య, టీపీసీసీ మెంబర్ చల్లూరి మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కోంరయ్య, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ పార్టీ శ్రేణులతో కలిసి చేరుకోగా మహిళలు మంగళహారతులతో పెద్ద ఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని భూలక్ష్మి సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల కరపత్రాలను గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా జీఎస్సార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని ప్రకటించారు. టీఆర్ఎస్ పార్టీకి ఆరు గ్యారంటీల భయం పట్టుకుందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తొమ్మిదన్నర ఏళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పోడు భూముల రైతులకు ఒరిగిందేమి లేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోనే పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. భూపాలపల్లిలో బీఆర్ఎస్ పార్టీ గెలిపిస్తే డబ్బులు గెలిచినట్లు, నేను గెలిస్తే భూపాలపల్లి నియోజక వర్గ ప్రజలు గెలిచినట్లు అని జీఎస్సార్ అన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతుందని గృహలక్ష్మి, దళితబంధు, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి ప్రజలను మరోమారు మోసం చేసిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జీఎస్సార్ వెంట పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా గ్రామాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## నేడు అంతర్ముఖ యోగ శిక్షణ

**భూపాలపల్లి, అక్టోబర్15, ప్రభాతవార్త**

భూపాలపల్లి పట్టణంలోని మంజూర్‌నగర్ 1000 క్వార్టర్స్‌లోని షాపింగ్ కాంప్లెక్స్‌పైన యోగా హాల్‌లో అంతర్ముఖ యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పిరమిడ్ మాస్టర్స్ తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శ్రీ సత్యసాయి ధ్యాన మండలి పూజ్యశ్రీ బిక్షమయ్య గురూజీ ప్రత్యక్ష పర్యవేక్షణలో అంతర్ముఖ యోగలో ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు, ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని పిరమిడ్ మాస్టర్ సుజాత, సీతామాలక్ష్మి, కామకృష్ణ తెలిపారు.

## ఎంహెచ్‌పిఎస్ పూర్తి మద్దతు బిఆర్ఎస్ పార్టీకే

**భూపాలపల్లి, అక్టోబర్15, ప్రభాతవార్త**



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఎంహెచ్‌పిఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని ఆ సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ బత్తుల వెంకటేశ్వర్లు, సింగరేణి విభాగం స్టేట్ ప్రసిడెంట్ గడిపె చక్రపాణి ప్రకటించారు. ఆదివారం విలేకరులతో వారు మాట్లాడుతూ కేసిఆర్ దళితుల కోసం తలపెట్టిన దళిత బంధు వారి కుటుంబాలలో వెలుగులు నింపి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు అనేక విధాలుగా ఆదుకుంటుందని అన్నారు. సింగరేణిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తూ సుమారు 700 మందికి పైగా ఎటువంటి అక్రమాలకు తావులేకుండా వారికి ఉద్యోగాలను ఇచ్చి వారి కుటుంబాలలో వెలుగులను నింపారని తెలిపారు. ఈ విషయంలో ఎంహెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మైన ఉపేందర్ బిఆర్ఎస్‌కు మద్దతు ఇస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారన్నారు. ఎస్టీ ఉద్యోగాలను కల్పించటంలో టీబీజీకేఎస్ యూనియన్ ప్రసిడెంట్ వెంకట్రావు, మిర్యాల రాజిరెడ్డి, కెంగర్ల మల్లయ్యకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## పిడుగుపాటుకు గురైన కుటుంబానికి ఆర్థిక సహాయం

**భూపాలపల్లి, అక్టోబర్15, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దామెరకుంటలో గత 20 రోజుల క్రితం కురిసిన వర్షాలకు గుడూరు రాజేశ్వర్‌రావు అనే కౌలు రైతు పిడుగుపాటుకు మృతి చెందగా వారి కుటుంబానికి సింగరేణి స్కౌట్స్ అండ్ గైడ్స్ తరపున ఆతని కుమారుడు శ్రీనుకు రూ. 10 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మల్లేపల్లి రవి, స్కౌట్ సభ్యులు సంజీవరావు, శ్రీనివాసరావు, రాజమౌళి, స్వామి, సాయిప్రసాదలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సంబరాలు

**భూపాలపల్లి, అక్టోబర్15, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ఆదివారం విడుదల చేసిన సందర్భంగా భూపాలపల్లి పట్టణంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకుని స్వీట్లు పంపిణీ చేశారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో బాణసంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పట్టణ అధ్యక్షులు కటకం జనార్ధన్, జడ్పీ వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభారఘుపతిరావు, సీనియర్ నాయకులు రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మొదటి జాబితాలో గండ్రకు టికెట్

### సంబరాల్లో కాంగ్రెస్ శ్రేణులు

### నేడు నియోజక వర్గ సమావేశం

**భూపాలపల్లి, అక్టోబర్15, ప్రభాతవార్త**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తొలి జాబితాలో భూపాలపల్లి నియోజక వర్గ అభ్యర్థిగా గండ్ర సత్యనారాయణరావుకు టికెట్‌ను కేటాయించటం పట్ల పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. భూపాలపల్లి నియోజక వర్గ అసెంబ్లీ పార్టీ కాంగ్రెస్ అభ్యర్థిగా గండ్ర సత్యనారాయణరావు పేరును అధిష్టానం ప్రకటించింది. ఇప్పటికే నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో పర్యటనలు చేసిన గండ్ర సత్యనారాయణరావు ఆదివారం నుండి ప్రజా దీవెన యాత్రను గండ్ర సత్యనారాయణరావు చేపట్టారు. తొలి జాబితాలో గండ్ర సత్యనారాయణరావు పేరును ఖరారు చేయటంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ రెట్టింపు ఉత్సాహంతో ఎన్నికలకు సిద్ధం అవుతున్నారు. ఇదిలా ఉండగా ఈనెల 16న భూపాలపల్లి నియోజక వర్గ సమావేశం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ వెల్లడించారు. ఈ సమావేశంకు వరంగల్ పార్లమెంట్ ఇంచార్జీ రవీంద్ర ఉత్తం రావ్ దళ్వీ, టీపీసీసీ వైస్ ప్రసిడెంట్ బండ్రు శోభ తదితరులు హాజరు అవుతున్నందున కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

## బహుజనుల అభ్యున్నతి జేఏసితో సాధ్యం

**భూపాలపల్లి, అక్టోబర్15, ప్రభాతవార్త**



బహు జనుల అభ్యున్నతి బీసీ జేఏసితో సాధ్యపడు తుందని జిల్లా జేఏసి నాయకులు ప్రకటిం చారు. పట్టణంలో జిల్లా బీసీ జేఏసి ప్రధాన కార్యదర్శి రాదండి దేవేందర్ ఆధ్వర్యంలో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు, పలు రాజకీయ పార్టీలు, కుల సంఘాల నాయకులు పాల్గొని ఎన్నికల దృష్ట్యా భూపాలపల్లి నియోజక వర్గంలో జరుగుతున్న పరిణామాలను చర్చించారు. రాబోయే రోజుల్లో బహుజనుల సత్తా ఎంతో చూపిస్తామని, భూపాలపల్లిలో మూడు పార్టీలు రెడ్డి, వెలమ సామాజిక వర్గాలకు టికెట్లు కేటాయించి బహుజనులను అవమానించాయన్నారు. తెలంగాణలో దమాషా లెక్కల ప్రకారం బీసీ కుల గణన చేయాలని, మహిళా రిజర్వేషన్‌లలో కూడా బీసీలకు అన్యాయం జరిగిందని అన్నారు. చట్ట సభల్లో బీసీల వాటా ఎంత అని వారు ప్రశ్నించారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు సూరం రవీందర్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పెండెం సంపత్, నాయకులు వెంకట్, చేపూరి ఓదెలు, శేఖర్‌నానీ, శ్రీనివాస్, సైనికదళ్ జిల్లా అధ్యక్షులు ముద్దమల్ల భార్గవ్, వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్, సిపియుఎస్ఐ జిల్లా కార్యదర్శి వావిలాల లక్ష్మణ్, ఉప్పర సంఘం అధ్యక్షుడు రమేష్, తిప్పని రంజిత్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను చూసి ఆగమవుతున్నారు.!

### - మేం అధికారంలోకి రాగానే అన్నింటిని అమలు చేస్తాం

### - తొమ్మిదిన్నరేళ్లలో బీఆర్ఎస్ ప్రజలకు చేసింది శూన్యమే

### - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు

### - అటవీ గ్రామాల్లో ఆరంభమైన ప్రజాదీవెన యాత్ర

### - బ్రహ్మరథం పట్టి ప్రజానీకం

**భూపాలపల్లి రూరల్, అక్టోబరు 15, ప్రభాతవార్త:**

కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను చూసి.. బీఆర్ఎస్ నేతలంతా ఆగమవుతున్నారని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ హామీలన్నింటిని అమలు చేస్తామని భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం ప్రజా దీవెన యాత్ర పేరుతో అటవీ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆజాంనగర్, నాగారం, రాజీవ్‌నగర్, పంబాపూర్, నందిగామ, దీక్షకుంట, దూదేకులపల్లి, గొల్లబుద్దారం గ్రామాల్లో యాత్ర చేపట్టగా అనూహ్య స్పందన లభించింది. నాయకులు, కార్యకర్తలతో పాటు మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి ఆరు గ్యారంటీల భయం పట్టుకుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలకు సమయం దగ్గరపడుతుందని గృహలక్ష్మీ, దళితబంధు, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారని విమర్శించారు. ప్రజలకు కల్లబొల్లి మాటలు చెబుతూ మళ్లీ మోసం చేయాలని చూస్తోందని మండిపడ్డారు. ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా శ్రేయస్సు సాకారం అవుతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో దేశంలో.. ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గెలుపుకు యువత, మేథావులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు, రైతులు యావత్ ప్రజానీకం తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయా గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన కొంత మంది కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్‌రెడ్డి, మాజీ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు గాజర్ల అశోక్, రూరల్ మండల అధ్యక్షులు రామచంద్రయ్య, టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, సీనియర్ నాయకులు బుర్ర కొమురయ్య, దాట్ల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్, బండ శ్రీకాంత్, బట్టు కరుణాకర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# సేవా స్వచ్ఛంద సంస్థ ఐదవ వార్షికోత్సవం




మహబూబాబాద్, ప్రభాతవార్త

మహబూబాబాద్ జీవితబీమా సంస్థ ఉద్యోగి రత్నప్రణయ్ స్థాపించిన సేవా స్వచ్ఛంద సంస్థ ఆదివారం ఐదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ ఎంజిఎంలో సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంజిఎం బ్లడ్‌బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆశాదేవి మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో సొంత మనసులే పట్టించుకొని ఈ రోజుల్లో జీవితభీమా సంస్థ ఉద్యోగి రత్నప్రణయ్ ఉద్యోగం చేస్తూ సేవ చేయాలనే దృక్పదంతో స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేయడం గొప్ప విషయం అన్నారు. సమయాన్ని కేటాయించుకొని ఇంత బాధ్యతగా సామాజిక సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు రక్తదాన కార్యక్రమాలు నిర్వహించిన సభ్యులందరిని అభినందించారు. సంస్థ ఆధ్వర్యంలో 30మందితో రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయం అన్నారు. అదేవిధంగా సంస్థ ఆధ్వర్యంలో కాలేయ వ్యాదితో బాధపడుతున్న చిన్నారి నిహాల్‌కు సంస్థ తరుపున రూ.41వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మహబూబాబాద్ జీవితభీమా సంస్థ ఎస్‌బియం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మా సంస్థలో రత్నప్రణయ్ పనిచేయడం మాకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్‌మైండ్ స్కూల్ ప్రిన్సిపాల్ మాంకాళి సుగుణకార్, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ కన్వీనర్ డాక్టర్ పాలడుగు సురేందర్, అధ్యక్షుడు కుమ్మరి బాబురాజ్, ప్రధాన కార్యదర్శి అయిత ఉషాభాస్కర్, ఉపాధ్యక్షుడు గండి ఆనందం, సహాయ కార్యదర్శి లక్ష్మిజగన్, దూలం సందీప్, అల్లం నాగరాజరెడ్డి, రాజేందర్, ప్రదీప్, భగత్, ప్రసన్న, రాజేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




## అందరికి సముచిత స్థానం



మరిపెడ, అక్టోబర్15, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజలకు సిఎం కేసీఆర్ సముచిత స్థానం కల్పిస్తూ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆదివారం సిఎం కేసీఆర్ మేనిఫెస్టోను విడుదల చేసిన సందర్భంగా ఖమ్మం-వరంగల్ ప్రధాన రహదారిపై బాణసంచా పేలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టోను చూసి కాంగ్రెస్ నాయకులు ఎన్నికల బరిలో నిలబడడానికి జంకుతున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఏదో రకంగా సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందాయన్నారు. త్వరలో జరుగబోయే ఎన్నికల్లో ముచ్చటగా మూడవసారి కేసీఆర్‌ను సిఎంను చేయాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మధిర బిఆర్‌ఎస్ అభ్యర్థిగా లింగాలకమల్‌రాజ్


### - సిఎం కెసిఆర్‌నుండి 'బిఫామ్'

### -మధిరలో 'మేనిఫెస్టో' పై శ్రేణుల హర్షాతిరేకాలు



మధిర,అక్టోబర్15ప్రభాతవార్త

మధిర నియోజకవర్గ భారతరాష్ట్ర సమితి అభ్యర్థిగా లింగాలకమల్‌రాజ్‌ను ప్రకటించిన సిఎం కెసిఆర్ ఆమేరకు ఆదివారం హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో జరిగిన కార్యక్రమంలో పార్టీ బిఫామ్‌ను



అందచేసారు. మధిర నియోజకవర్గంలో పార్టీ ఇంఛార్జ్‌గా, జిల్లా పరిషత్‌ఛైర్మన్‌గా కొనసాగుతున్న లింగాలకమల్‌రాజ్ మధిర నియోజకవర్గంలో పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తూ ప్రభుత్వసంక్షేమపథకాలను అమలుచేస్తూ,కార్యకర్తల్లో శ్రేణుల్లో బలోపేతం దిశగా ప్రజల్తో మమేకం అవుతూ ముందుకుసాగుతున్నారు. నియోజకవర్గంలో ప్రత్యామ్నాయ నాయకుడు లేకుండా పోవడం, సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లకు ఈయన పనితీరుపై నమ్మకం తదితర అంశాల నేపధ్యంలో లింగాలకమల్‌రాజ్‌కు పార్టీ టిక్కెట్ అనివార్యమన్న విషయం ఏదాదిక్రితమే సుస్పష్టమైంది. మధిర నియోజకవర్గంలో గులాబీజెండాను ఎగరేయాలన్న పార్టీ లక్ష్యం మేరకు జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు సెగ్మెంట్ ఎన్నికల బాధ్యతను అప్పగించడం జరిగింది. కాగా ఆదివారం లింగాలకమల్‌రాజ్ సిఎం కెసిఆర్ చేతులమీదుగా ఆయనకు పాదాభివందనం చేసి బిఫాం అందుకోవడం, పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోను అధినేత కెసిఆర్ ప్రకటించడంతో మధిరలోని పార్టీ కార్యాలయం వద్ద శ్రేణులు బాణాసంచాకాల్చి సంబరాలు చేసుకున్నారు. రాష్ట్రంలో మరోమారు బిఆర్‌ఎస్‌ప్రభుత్వం అధికారంలోకి రానున్నదని,మధిరలో బిఆర్‌ఎస్‌పార్టీ గెలుపు నల్లేరుపై నడకేనంటూ నినాదాలు చేసారు.

## కేసిఆర్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి



మహబూబాబాద్,ప్రభాతవార్త ప్రతినిధి, అక్టోబర్15

రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీని అధిక మెజార్టీతో గెలిపించి కేసిఆర్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుస్సేన్‌నాయక్ అన్నారు. ఆదివారం బిజెపి ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా మున్సిపాలిటి పరిధిలోని జమాండ్లపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ ఒక్క నిరుపేదకు డబుల్‌బెడ్‌రూం అందలేదన్నారు. ప్రభుత్వ పథకాలన్ని టిఆర్‌ఎస్ నాయకులకే దక్కాయని విమర్శించారు. కేంద్రంలో ప్రధాని మోడి ప్రజారంజక పాలన కొనసాగిస్తున్నారని రాష్ట్రంలో కూడా పార్టీ అధికారంలోకి వస్తే డబుల్ ఇంజన్ సర్కార్‌తో తెలంగాణ అభివృద్ధిలో దుసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ఎర్రంరెడ్డి సిద్దార్థరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లె సందీప్, వెన్నమల్ల సందీప్, సుధాకర్‌నాయక్, తాటి వేణు, ప్రేమ్‌కుమార్, చీకటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలి



మహబూబాబాద్, అక్టోబర్15, ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో మూడు నెలల నుండి పది నెలల వరకు వేతనాలు పెండింగ్‌లో ఉండడం వలన కార్మికులు పండుగ పూట పస్తులుండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కార్మికుల పరిస్థితిని గమనించి వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని, కార్మికులందరికి యూనిఫాం, బూట్లు, గ్లౌజులు, భద్రత పరికరాలు, ప్రతి నెల సబ్బులు తదితర సామాగ్రి అందించాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి, నాయకులు మోయినుద్దీన్, ఉపేంద్రచారి, సుధాకర్, లతీఫ్, కుమారస్వామి, కనకలక్ష్మి, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల ఆత్మహత్యలకు



## ప్రభుత్వమే బాధ్యత వహించాలి

మరిపెడ, అక్టోబర్15, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు చేసుకుంటున్న ఆత్మహత్యలకు ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని బి.ఎస్.పి జిల్లా కార్యదర్శి ఐనాల పరుశురాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం-వరంగల్ ప్రధాన రహదారిపై ప్రవళిక ఆత్మహత్యను నిరసిస్తూ కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత తొమ్మిది సంవత్సరాలుగా సిఎం కేసిఆర్ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. ఉద్యోగ ప్రకటనలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిఎస్‌పి అధికారంలోకి వస్తే ప్రజలకు ఉచిత వైద్యం, విద్య, ఉపాధి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అఖిల్, కృష్ణమూర్తి, రంజాన్, యాకయ్య, చైతన్య, వెంకటసాయి తదితరులు పాల్గొన్నారు.

## 'బాలాత్రిపుర సుందరి'గా అమ్మవారు

మధిర,అక్టోబర్15ప్రభాతవార్త



దేవిశరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను రోజు వారి నిర్వహిస్తున్నారు. అమ్మవారి అలంకారాలలో బాగంగా ఆదివారం బాలాత్రిపుర సుందరీదేవిగా అలంకరించి భక్తులకు దర్శనాన్ని కల్పించారు. ఆలయకమిటి అధ్యక్షుడు కపిలవాయి జగన్మోహన్‌రావు, కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసే యడంతో పాటు నిత్యంజరిగే పూజాధికాలలో పాలుపంచుకునేలా భక్తులకు ఏర్పాటుచేయడం జరిగిందని, తీర్థప్రసాదాల వితరణను చేపట్టడం జరుగుతున్నదన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు అండగా నిలుస్తాం

*తొర్రూరు,అక్టోబర్ 15,ప్రభాతవార్త*

ఆర్టీసీ ఉద్యోగులకు అండగా నిలుస్తామని తొర్రూరు డిపో మేనేజర్ పరిమళ తెలిపారు.తొర్రూరు డిపో కండక్టర్ సోమ్లా నాయక్ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని ఆదివారం డివిజన్ కేంద్రంలో డిఎం పరిమళ పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చి వారికి 20 వేల ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ కండక్టర్లు డ్రైవర్ల సహకారంతో తొర్రూరు డిపోను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.సంస్థ లాభాల్లో నడవడానికి వారి కృషి ఎంతో ఉందన్నారు.ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం చేయడం ద్వారా ఇకపై సంస్థ లాభనష్టాలు,సంస్థ ఆదాయంతో నిమిత్తం లేకుండానే ఉద్యోగుల బాగోగులకు ప్రభుత్వం నుంచి భరోసా లభించనుందని తెలిపారు.కార్యక్రమంలో ఏడీసీ మల్లికార్జున్, బానోతు నారాయణ,జిలుకర యాదగిరి,ఆర్టీసీ సిబ్బంది,జి రమేష్,పుల్లయ్య,సిహెచ్ స్వామి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ఎంపి పిఎంపిల అధ్యక్షులుగా శ్రీవర్ధన్

*ఎల్కతుర్తి,ప్రభాతవార్త*



మండలంలోని ఆర్ఎంపి,పిఎంపీల మండల ఎన్నికలు కాగా అధ్యక్షులుగా ఆడెపు శ్రీవర్ధన్‌ను ఎన్నుకున్నట్లు ఆర్ఎంపి పిఎంపిలు తెలిపారు.ఎల్కతుర్తి మండలంలో దాదాపు 33 మంది ఆర్ఎంపిలు పిఎంపిలు ప్రక్టీసు చేస్తున్నట్లు వారు తెలిపారు.శ్రీవర్ధన్ మాట్లాడుతూ నన్ను అధ్యక్షులుగా చేసినందుకు వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ ముందు ఆర్ఎంపిలు,పిఎంపిల అభివృద్ధి కోసం పాటుపడతానని చెపా ్పరు.కార్యక్రమంలో డాక్టర్ సాతురి ప్రభాకర్,ఎర్రోళ్ల తిరుపతి, రవీందర్,సదానందం,సభ్యులు ఉన్నారు.

## ఏఆర్ కానిస్టేబుల్ అమరవాది రాజుకి సన్మానం

*ఐనవోలు,ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన అమరావది రాజు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాల్లో ఏఆర్ కానిస్టేబుల్‌గా అర్హత సాధించారు. ఎంబిఏ పూర్తి చేసిన రాజు అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ తరగతులలో పట్టుదలతో చదివి కానిస్టేబుల్ పరీక్ష రాశాడు.కాగా కానిస్టేబుల్ రాజును తోటిస్నేహితులు ఆదివారం శాలువాలతో సన్మానించి అభినందించారు.రాజారపు రాజుకుమార్, ప్రజాపతి,అమరావది శ్రీకాంత్,సురేష్,చెందు శ్రావణ్ ఉన్నారు.

## నేటి నుంచి మన కొత్తగూడెం - మన కామేష్ కార్యక్రమం

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:*

నేటి నుంచి బీఎస్పీ ఆధ్వర్యంలో 'మన కొత్తగూడెం – మన కామేష్' కార్యక్రమం ప్రారంభించనున్నామని, రానున్న ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి బీఎస్పీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న యెర్రా కామేష్ విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం నుంచి ప్రచార కార్యక్రమం ప్రారంభించనున్నారు. తొలుత పాల్వంచ పెద్దమ్మగుడిలో పూజలు నిర్వహించిన అనంతరం ఇంటింటికి తిరిగి ప్రజలను కలుసుకొని బీఎస్పీ పార్టీ గెలుపు ఆవశ్యకతను వివరిస్తామని, ఈ మేరకు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పలు సూచనలు చేశారు.

## నాలుగో తరగతి రెవెన్యూ ఉద్యోగుల సంఘం భవనం ప్రారంభం

*కొత్తగూడెం, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:*

కలెక్టరేట్‌లోని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో జిల్లా నాలుగో తరగతి రెవెన్యూ ఉద్యోగుల సంఘం భవనం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కోడి లింగయ్యచే ప్రారంభించారు. ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ భిక్కు, కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సాధిక్‌పాషా, దినేష్, అజ్మీరా రాంరవి, నరసింహారావు, శ్రీకాంత్, హరిబాబు, తాజుద్దీన్, మస్తాన్, భరత్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## గణేష్ టెంపుల్‌లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:*

దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఎంజీరోడ్‌లోని శ్రీ స్వర్ణదుర్గ అమ్మవారి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఉదయం మంగళవాయిదానయలతో తీర్థపు బిందె, నిత్యార్చన, పంచామృత స్నపనము, పీఠార్చన, కళశస్థాపన, అనుష్టానములు, అమ్మవారికి ప్రీతిగా చండీసప్తశతీ హోమం, కుంకుమార్చన, చక్ర నవావరణార్చన, చండీ సప్తశతీ పారాయణం, దుర్గా, లక్ష్మీ, బాల అనుష్టానములు, పీఠ పూజ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సులోచన, రెనోవేషన్ కమిటీ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

## దేవీనవరాత్రుల్లో పాల్గొన్న రజాక్

*కొత్తగూడెం, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:*

సింగరేణి ఏరియాలోని సెక్యూరిటీ ఎస్అండ్‌పీసీ, రుద్రంపూర్, 2 ఇంక్లైన్ ఫిల్టర్‌బెడ్, సివిల్ డిపార్ట్‌మెంట్, నెహ్రూబస్తీల్లో విజయదశమి నవరాత్రుల సందర్భంగా కొలువై ఉన్న విజయదుర్గ అమ్మవారిని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండఈ రజాక్, ఎస్ఎస్‌వో రమణారెడ్డిలు సందర్శించి పూజలు చేశారు. తొమ్మిది రోజుల పాటు ఆయా అలంకారాలతో అమ్మవారిని పూజించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, శనిగరపు కుమార్, గురుమూర్తి, కొమరయ్య, వెజ్జాల శ్రీను, కుమార్, జనార్థన్, చంద్రమోహన్, వెంకట్రావ్, తిరుపతి, సుందర్‌రాజు, మైనుద్దీన్, రహీం, పరశురాం, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## ముస్లీం ఆధ్వర్యంలో దుర్గామాత నవరాత్రోత్సవాలు

*ఇనుగుర్తి, అక్టోబర్ 15, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయ కళావేధిక ఆవరణలో ముస్లీం వ్యాపారవేత్త మహమ్మద్ హుస్సెన్ ఆధ్వర్యంలో మొదటి సారిగా దుర్గామాత నవరాత్రోత్సవాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన ఆర్చకులు పండితులు శ్రీతిరునగరి కృష్ణమాచార్యులు మాట్లాడుతూ...వేద మంత్రాల మధ్య దుర్గామాతను ప్రతిష్టించి ప్రతి రోజు ఒక్క అవతారంలో కన్పించే విదంగా అన్ని ఏర్పాట్లు చేశామని,మొదటి రోజున బాల త్రిపుర సుందరిదేవిగా భక్తులకు దర్శనం బాగ్యం కల్గిందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దార్ల రాంమూర్తి, ఎంపిటీసి పింగిలి రజితశ్రీనివాస్, గాయిత్రీ గ్రానైట్సు అదినేత వద్దిరాజు దేవేందర్,పరుపాటి రవీందర్‌రెడ్డి,దుర్గామాల మాలదారులు వద్దిరాజు పెద్ద వెంకటేశ్వర్లు,రాజేందర్‌రెడ్డి,లింగాల నర్సయ్య,గడ్డం శ్రీకాంత్,పింగిలి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాణసంచా కాల్చి బీఆర్ఎస్ సంబురాలు

### - మేనిఫెస్టో రిలీజ్ పట్ల హర్షం

*భూపాలపల్లి రూరల్, అక్టోబరు 15, ప్రభాతవార్త:*

భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ కూడలీలో బీఆర్ఎస్ శ్రేణులు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు రాబోయే ఎన్నికల నేపథ్యంలో రిలీజ్ చేసిన మేనిఫెస్టోను హర్షిస్తూ కార్యక్రమాన్ని చేపట్టారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు మేనిఫెస్టోలో లేని మరెన్నో పథకాలను తీసుకొచ్చి ప్రజలకు బీఆర్ఎస్ ఎంతో మేలు చేసిందని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో భాగంగా సీఎం కేసీఆర్ తీసుకవచ్చిన మేనిఫెస్టో హామీలతో ప్రజలకు మరింత మేలు జరుగనుందని కొనియాడారు. సాధ్యమయ్యే హామీలను మాత్రమే ఇచ్చి ప్రజల్లో సీఎం కేసీఆర్ విశ్వాసాన్ని నింపారన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు కటకం జనార్ధన్, గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేష్, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌యాదవ్, కౌన్సిలర్లు దార పూలమ్మ, బద్ది సమ్మయ్య, కోఆప్షన్ మెంబర్ దొంగల ఐలయ్య, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## డిపో మేనేజర్‌ను కలసిన నాయకులు

*భూపాలపల్లి, అక్టోబర్15, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్‌ను ఆదివారం అసోసియేషన్ నాయకులు కలసి పుష్పగుచ్చం అందజేశారు. ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ గడ్డం శ్రీనివాస్, వరంగల్ రీజినల్ సెక్రటరి గడ్డం తిరుపతి, రీజినల్ సెక్రటరీ తోట శ్రీనివాస్, వర్కింగ్ ప్రసిడెంట్ బట్టు స్వామి, మెంబర్ సీతారాంనాయక్‌లు డిపో మేనేజర్‌ను మర్యాద పూర్వకంగా కలసి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.



# బిఆర్ఎస్ అరాచక పాలనకు అంతం పలకాలి

## సర్పంచ్ సహా పలువురు కాంగ్రెస్‌లో చేరిక

**గూడూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

రాష్ట్రంలో కొనసాగుతున్న బిఆర్ఎస్ అరాచక పాలనకు అంతం పలకడమే ధ్యేయంగా కాంగ్రెస్‌పార్టీ పని చేస్తున్నదని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేసేందుకు పార్టీ శ్రేణులు రెట్టించిన ఉత్సాహంతో పని చేయాలని గూడూరు బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, నూనావత్ రమేష్‌నాయక్‌లు అన్నారు. మండలంలోని గుండెంగ గ్రామం నుండి అక్కడి సర్పంచ్ రవిసింగ్‌రాథోడ్ సహా బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు ఆదివారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈమేరకు స్థానిక కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి వీరు కండువాలు కప్పి కాంగ్రెస్‌పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్‌పార్టీతో విసిగిపోయి కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నవారు ఎవరికి భయపడనవసరం లేదని, వారికి తమ పార్టీ పూర్తి అండగా నిలుస్తుందన్నారు. అధికార, అర్థ బలంతో ఎన్నికలకు రాబోతున్న అధికార బిఆర్ఎస్‌పార్టీని, ఆ నాయకులను ధైర్యంగా తరిమి కొట్టాల్సిన అసవరం ఉందన్నారు. మండలంలోని గ్రామాల్లో కాంగ్రెస్‌పార్టీని ఆదరిస్తున్న తీరు కాంగ్రెస్ గెలుపుకు సూచకమన్నారు. గత తొమ్మిదేళ్లుగా ఈ ప్రాంతంలో ఎమ్మెల్యే వ్యవహరించిన తీరు ప్రతి ఒక్కరికి తెలిసిందేనని, ఈరోజ బిఆర్ఎస్‌పార్టీ మోసపూరిత మాటలను నమ్మే పరిస్థితిలో ఎవరు లేరని అన్నారు. రాష్ట్రంలో ఆ పార్టీని పాతాళంలోకి నెట్టేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. టికెట్ తెచ్చుకునే అభ్యర్థులకన్నా కాంగ్రెస్‌పార్టీ చేతి గుర్తు ముఖ్యమైందని, పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా కలిసి కట్టుగా కృషి చేసి గెలిపించుకోవాల్సిన భాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. ఈ ఎన్నికల్లో మండలం నుండి కాంగ్రెస్‌పార్టీకి పదివేల మెజారిటీ ఇచ్చి తీరుతామని, ఈ ధైర్యాన్ని తమకు పార్టీ కార్యకర్తలే ఇచ్చారని వారు స్పష్టం చేసారు. పార్టీ తాజాగా ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల గురించి గడపగడపకు వెళ్లి



పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. గుండెంగ గ్రామపంచాయతి పరిధిలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నుండి రవిసింగ్‌రాథోడ్, గుగులోతు రఘు, కందిక సురేష్‌బాబుల ఆధ్వర్యంలో వంద కుటుంబాలు ఆ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్‌పార్టీలో చేరినట్లు వారు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బీరం శ్రీపాల్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చంటి స్వామి, అమరేందర్‌రెడ్డి, కంకటి ఉప్పలయ్య, కన్నెబోయిన వెంకన్న, రసూల్, రాసమల్ల యాకయ్య, కొమ్మాలు, చంద్రమౌళి, ఎలికట్టె వెంకన్న, యాదగిరిగౌడ్, మల్లేష్, ఎస్టీసెల్, బిసి సెల్ అధ్యక్షులు బాలునాయక్, యాకయ్య పాల్గొన్నారు.




# గూడూరులో ఘనంగా కలాం జయంతి

## పంచాయతి కార్మికులకు సన్మానం

## నివాళులర్పించిన వాకర్స్‌అసోసియేషన్

**గూడూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం జయంతిని స్థానిక అబ్దుల్‌కలాం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు గూడూరులోని బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గూడూరు ఉమ్మడి గ్రామపంచాయతి పరిధిలోని పారిశుద్యకార్మికులతో సహా పంచాయతి కార్మికులందిరిని వాకర్స్ అసోసియేషన్ ప్రతి నిధులు ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసింతో పాటు అసోసియేషన్ ప్రతినిధులు పలువురు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో ఏర్పాటైన తమ అసోసియేషన్ పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదన్నారు. ప్రజలందరి ఆరోగ్యం కోసం పరిసరాల పరిశుభ్రతకు పాటుపడుతున్న పారిశుద్య కార్మికులను కలాం జయంతి రోజు సన్మానించుకోవడం తమకు



గర్వకారణంగా ఉందన్నారు. అబ్దుల్ కాలం ఒక మేధావిగా, రాష్ట్రపతిగా దేశానికి అందించిన సేవలను ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఆయన సూర్తితో యువత అభివృద్దిని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు బాలునాయక్, లక్ష్మణ్ నాయక్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, గోపినాథ్, స్వామిలతో పాటు అసోసియేషన్ సభ్యులందరు పాల్గొన్నారు.

# చేతుల శుభ్రతే ఆరోగ్యానికి తగిన భద్రత

**గూడూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

చేతులు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల మన శరీర ఆరోగ్యానికి ఎంతో భధ్రత ఉంటుందని గూడూరు మేజర్ పంచాయతి సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ అన్నారు. గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే సందర్భంగా గూడూరు ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈమేరకు స్థానిక బస్టాండ్ వద్ద పలువురిని సమావేశ పరిచి



చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఆహారాన్ని తీసుకోవడంతో పాటు పలు అవసరాలకు సంబంధించి ఉపయోగించే చేతులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, లేకుంటే రోగాల బారిన పడే ప్రమాదం ఉంటుందన్నారు. స్వచ్ఛ భారత్‌మిషన్ గ్రామీణ్ కార్యక్రమంలో భాగంగా చేతుల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సామూహికంగా చేతులు శుభ్రం చేసుకునే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, యువకులు, గ్రామపంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ

**గూడూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త**



మండలంలోని జగన్నాయకులగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి గుడిలో ఈనెల 16న అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని అంగ రంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. విగ్రహప్రతిష్ఠోత్సవాన్ని పురస్కరించుకొని రెండు రోజులుగా ఆలయ ప్రాంగణం వద్ద ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తున్నారు. గ్రామస్తులందరి భాగస్వామ్యంతో గ్రామంలో సుమారు రూ.2లక్షలు వెచ్చించి గత సంవత్సరం నిర్మించిన పెద్దమ్మతల్లి ఆలయంలో అమ్మవారి విగ్రహం లేని కారణంగా ఇంతకాలం తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న దేవతామూర్తికే పూజలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ పెనక రాంమూర్తి తెలిపారు. కాగా విగ్రహ ఏర్పాటు ఆవశ్యకతను గుర్తించి తమ కుటుంబం పక్షాన అమ్మవారి విగ్రహాన్ని అందజేయడం జరిగిందని, ఆలయంలో పెద్దమ్మతల్లి విగ్రహాన్ని ఈనెల 16న ప్రతిష్ఠించనున్నామని సర్పంచ్ తెలిపారు.

# గూడూరులో బిఆర్ఎస్ సంబురాలు



**గూడూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్‌పార్టీ మ్యానిఫెస్టోను ఆదివారం ప్రకటించిన నేపథ్యంలో మండల బిఆర్ఎస్ నాయకులు గూడూరులో సంబురాలు జరుపుకున్నారు. ఈమేరకు సిఎం కెసిఆర్ మ్యానిఫెస్టోను ప్రకటించిన వెంటనే రోడ్డుమీదికి చేరుకున్న పార్టీ శ్రేణులు బస్టాండ్ సెంటర్‌లో బాణాసంచా పేల్చి సందడి చేసారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొలువుదీరిన కనకదుర్గమ్మ

## నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**గూడూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను గూడూరు మండలంలో ఆదివారం ఘనంగా ప్రారంభించారు. తొమ్మి ది రోజుల పాటు పూజలందు కోనున్న అమ్మవారిని పలు చోట్ల కొలువుతీర్చి ప్రారంభ వేడుక నిర్వహించారు. గూడూరులోని సనాతన శివాలయంలో నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించి విగ్రహ రూపంలో ఉన్న పార్వతీ మాతకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. తొలిరోజు అమ్మవారిని బాలత్రిపురసుందరి అవతారంలో అలంకరించి మంగళహారతులు పట్టారు. ఆలయానికి చేరుకున్న భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కుకున్నారు. ఇదిలా ఉండగా గూడూరు ప్రధాన రహదారిపై ఉన్న బెంగుళూరు బేకరి యజమాని హరీష్ ఆధ్వర్యంలో కూడా బేకరి ముందు అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. దుర్గామాత దీక్ష చేపట్టిన భక్తులందరు అక్కడికి చేరుకొని అమ్మవారికి జేజేలు పలుకగా పూజారులు హోమాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో కూడా గ్రామస్తుల ఆధ్వర్యంలో తొలిసారి దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు శ్రీకారం చుట్టారు. మొత్తానికి అమ్మవారు ఉత్సవాల తొలిరోజు బాలత్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిచ్చి మొక్కులు అందుకుంది.

# ఘనంగా పరిశుభ్రత దినోత్సవం



**కేసముద్రం రూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా మండలంలోని కల్వల, తాళ్ల పూసపల్లి గ్రామంలో వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు అంగన్వాడీ కార్యకర్తలతో ర్యాలీలో పాల్గొని సీజనల్ వ్యాదులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయా గ్రామాల ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

**కేసముద్రం రూరల్, అక్టోబర్15, ప్రభాతవార్త**

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని మాజీ జెడ్పీటిసి, దనసరి పిఏసిఎస్ చైర్మన్ బండారి వెంకన్న అన్నారు. ఆదివారం మండలంలోని రంగాపురం గ్రామంలో నాయక్ యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరన్న, జనార్ధన్, మహేష్, సుమన్‌చిన్న, కమిటి సభ్యులు తరుణ్, సందీప్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైపు.. కారు నేతల చూపు ?

**భూపాలపల్లి రూరల్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల వేళ అసంతృప్తులు బయట కొస్తు న్నారు. ఇన్నాళ్ల అధికార పార్టీలో ఉండి అటు పార్టీని వీడలేక.. పార్టీలో పని చేయలేక సతమతమైన వారంతా నిర్భయంగా బయ టకు వచ్చేందుకు ప్రణాళికలు రూపొం దించుకుంటు న్నారు. భూపాలపల్లి నియోజక వర్గం వ్యాప్తంగా త్వరలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్యులు కారు దిగి.. కాంగ్రెస్ చేయి అందోకు నున్నారనే ప్రచారం నియోజకవర్గంలో జోరుగా సాగుతోంది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్న సత్య నారాయణ రావుకు టచ్‌లోకి వెళ్లిన వారంతా త్వరలోనే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరేందుకు సన్నద్ధమవుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

**- పార్టీలో ప్రాధాన్యత కరువై..?**

అధికార బీఆర్ఎస్ పార్టీలో గత కొన్నేళ్ల నుంచి పని చేస్తున్న వారంతా ప్రస్తుతం తమకు తగిన ప్రాధాన్యత కలగడం లేదంటూ భంగపాటుకు గురవుతున్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ రెండు వర్గాలకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభతో తెర పడిందనుకున్న తరుణంలో ముఖ్యులు బయటకు వెళ్లేందుకు చూడటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. స్థానిక ఎమ్మెల్యే తమను పట్టించుకోకపోవడంతో ఓ వైపు అయితే.. ప్రస్తుతం ద్వితీయశ్రేణిగా చలామణీ అవుతున్నా కొంత మంది నాయకుల తీరుతో వీరంతా తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నట్లు బహిరంగంగానే చర్చ సాగుతోంది. ఏ సభా అయినా, సమావేశమైనా.. సమాచారం ఇవ్వకపోవడంతో పాటు రాజకీయంగా, ఆర్థికంగా అనగదొక్కాలనే ధోరణితో చూస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో తమకు పార్టీ మారడం తప్పా మరే ఇతర అవకాశం లేనట్లుగా భావిస్తున్నట్లు జోరుగా చర్చ సాగుతోంది.

**- ఇద్దరు ఎంపీపీలు.. 8మంది కౌన్సిలర్లు..?**

భూపాల పల్లి నియోజవ కర్గంలోని జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండ లాల్లో పని చేస్తున్న ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులంతా ఏకమై పార్టీ మారాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఇందులో ప్రధానంగా రెండు పర్యాయాలు పార్టీ అధ్యక్షుడిగా పని చేసి ప్రస్తుతం మాజీ అధ్యక్షుడిగా మిగిలిపోయిన ముఖ్యనేతతో పాటు భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని 8 మంది కౌన్సిలర్లు, నియోజకవర్గ పరిధిలోని ఇద్దరు ఎంపీపీలు, మరో ఇద్దరు సీనియర్ నాయకులు కూడా ఉన్నట్లు విశ్వసనీయంగా సమాచారం అందింది. వీరంతా రహస్యంగా రెండు దఫాలుగా సమావేశమై ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది. ఒకరిద్దరు బహిరంగంగా పార్టీ మారుతాం.. మాకు ప్రాధాన్యత లేదని చెబుతుండగా.. మరికొందరూ మాటదాట వేసే ప్రయత్నం చేస్తున్నారు. ఏది ఏమైనా అధికార పార్టీకి చెందిన ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు కారు దిగి.. కాంగ్రెస్‌లో చేరుతారనే చర్చ జిల్లాలో హాట్ టాపిగ్గా మారిందనే చెప్పుకోవచ్చు.

# ప్రతి ఒక్కరు ఓటును సద్వినియోగం చేసుకోవాలి

**హన్మకొండ జిల్లా ఎలక్షన్ నోడల్ అధికారి హరిప్రసాద్**

**హన్మకొండ,ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియో గించుకోవాలని హన్మకొండ జిల్లా ఎలక్షన్ నోడల్ అధికారి హరిప్రసాద్ అన్నారు.ఆదివారం హన్మ కొండ పబ్లిక్ గార్డెన్ వద్ద సైకిల్ వాకర్స్ వరంగల్ ఆధ్వర్యంలో జంగ గోపాల్‌రెడ్డి అధ్యక్షతన ఓటర్స్ నమోదు కార్య క్రమంపై ఓటింగ్ శాతం పెంచి ఓటును సద్వినియోగం పర్చుదమనే అంశాలపై అవగాహన కలుగ చేసి ఓటర్స్ చే ప్రతిజ్ఞ చేయించారు.పబ్లిక్ గార్డెన్ నుండి అంబేద్కర్ జ oక్షన్ మీదుగా కాళోజీ జంక్షన్ వరకు ప్లేకార్డ్స్‌తో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎలక్షన్ నోడల్ అధికారి హరిప్రసాద్ హాజరై మాట్లాడారు.ప్రతి ఓటరు తమ ఓటును సద్వినియోగం పర్చు కొని ఓటింగ్ శాతాన్ని పెంచిప్రజా స్వామ్య విలువలను కాపాడే నాయ కులను గుర్తించి ఎన్నుకోవాలని సూచించారు. అలాగే డిఎఫ్‌వో రిటైర్డ్ పురుషోత్తం మాట్లా డుతూ 18సంవత్స రాలు దాటిన యువత తప్పని సరిగా ఓటును నమోదు చేసుకునేందుకు మన మంతా కృషి చేయాలని ఓట ర్లందరు ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా కులాలకు మతాల కతీంగా ఓటు హక్కు మన జన్మ హక్కుగా భావించి ఓటును సద్వినియోగం చేసు కోవాలని సూచించారు.కార్యక్రమంలో అసో ి యేషన్ సభ్యులు సెక్రటరీ అనంత్,వేణు, సత్య నారాయణ, రాములు సురేందర్, నర్సయ్య, శేఖర్‌గౌడ్, శంకర్ రాజమౌళి, రాజు, ప్రకాష్, శ్రీనివాస్‌రెడ్డి, వాకర్స్,మహిళ వాకర్స్, యోగా సభ్యులు,గార్డెన్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.




# మంగపేట మండలంలో ప్రచారం మొదలు

**రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే**

**అన్ని వర్గాలకూ అండగా కాంగ్రెస్ పార్టీనే**

**ఆల్ ఇండియా మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క**

**మంగపేట అక్టోబర్15, ప్రభాతవార్త**

మంగపేట మండలంలో రాజకీయ ప్రచారం మొదలైంది. మండలంలోని పూరేడుపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎట్టి సారయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఇటీవలె కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో భాగంగా 6గ్యారంటీ పథకాల గురించి గడప గడపకూ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు తెలంగాణా తల్లి సోనియా గాంధీ ఇచ్చిన హామీలను నేరవేర్చడానికి కట్టుబడి ఉన్నారని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పథకాలు అమలు చేస్తామని సీతక్క హామీ ఇచ్చారు. వాటిని ప్రజలకు వివరిస్తూ రైతు భరోసా, ఉచిత విద్యుత్, రైతులకు 2లక్షల ఋణమాఫీ, ప్రతీ సంవత్సరం పట్టాదారులకు రూపాయలు 15వేలు, కౌలు రైతులకు 12వేలు, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తామన్నారు. 2)గృహజ్యోతి పథకం ద్వారా 200యూనిట్లు ఉచితంగా ఇస్తామన్నారు. మహాలక్ష్మీ పథకం క్రింద, ప్రతీ నెల మహిళకు 25వందలు అందిస్తామన్నారు. 4)చేయూత పథకం ద్వారా వృద్దులకు వితంతువులకు, ఒంటరి మహిళలకు, బీడీ కార్మి కులకు, 4వేలు అందిస్తా మన్నారు. 5)యువ



వికాసం ద్వారా విద్యా ర్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ అందించి ఉచిత ఉన్నత విద్యను అందిస్తా మని వారికి రూపాయలు 5లక్షలు అందిస్తామన్నారు. 6)రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా ప్రతీ సంవత్సరం ఉచిత వైద్యం అందిస్తామన్నారు. ఈపథకాలు అన్నీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ, ఇళ్లకు రూపాయలు 5లక్షలు, ఎస్సీ, ఎస్టీలకు 6లక్షలు అందిస్తామని ఇంటి స్థలం లేనివారికి ఉచితంగా 250గజాల ఇంటి స్థలం, ఇల్లు నిర్మిస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ పేదల కోసం సంక్షేమ పథకాలు ఇవ్వడం లేదని వారి పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఇచ్చారని అని సీతక్క విమర్శించారు. నియంత పాలనను అంత మొందించాలన్నారు. ఈకార్య క్రమంలో నియోజక వర్గ నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మేనిఫెస్టోపై సర్వత్రా హర్షం

**నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ ప్రకటించిన మేనిఫెస్టోపై బిఆర్ఎస్ శ్రేణులు, పార్టీ అభిమానులు సర్వత్రా హర్షం వ్యక్తం చేసవున్నారు. ఆదివారం ఆ పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంధ్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణను పాలించే దమ్మున్న నాయకుడు కేసిఆర్, అన్ని వర్గాలకు బ్రహ్మాండమైన న్యాయం దేశంలోనే అగ్రగామి బిఆర్ఎస్ మేనిఫెస్టో అన్నారు. పూర్తిగా రైతులు, మహిళలు, పేదలు, యువత, సంక్షేమం ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసిఆర్‌కి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ములుగు బిఆర్ఎస్ పార్టీలో

# కారు జోరు

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ సమక్షంలో**

**కారెక్కిన భూక్య దేవ్‌సింగ్, టిడిపి జిల్లా అధ్యక్షులు**

**ములుగు జిల్లా అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యం**

**ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి**

**ములుగు, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**




హైదరాబాద్ లో ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ సమక్షంలో ములుగు ఇంచార్జీ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి, టిఎస్ రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావుల ఆధ్వర్యంలో టిడిపి ములుగు జిల్లా అధ్యక్షులు కోళ్ల వెంకన్న,మాజీ మున్సిపల్ చైర్మన్ భూక్య దేవ్ సింగ్‌లు ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరేందుకు వచ్చిన దేవ్ సింగ్, కోళ్ల వెంకన్న ఆయన కుటుంబ సభ్యులకు మంత్రి కేటిఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కేటిఆర్ మాట్లాడుతూ ములుగు జిల్లా ప్రజలపై ముఖ్యమంత్రి కేసిఆర్‌కు అత్యధిక ప్రేమ ఉందని, అందుకే 2018 లో మంత్రి చందూలాల్ ఓడినా మాటా తప్పకుండా జిల్లా ఇచ్చారని అన్నారు. ఏటూరునాగారం డివిజన్, ఫైర్ స్టేషన్, మల్లంపల్లి మండలం, జిల్లా కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలతో పాటు మెడికల్ కాలేజీ ఏర్పాటు, మరెన్నో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి మాట్లాడుతూ కేసిఆర్ చేసిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. ములుగు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి తాను అండగా ఉండి, సిఎం కేసిఆర్ సహకారంతో జిల్లా అభివృద్ధికి పాటు పడతానని తెలిపారు. భూక్య దేవ్ సింగ్, కోళ్ల వెంకన్నలు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీతోనే ములుగు జిల్లా అభివృద్ధి సాధ్యమని, గతంలో మంత్రి చందూలాల్ హయాంలో జరిగిన అభివృద్ధి తరువాత మళ్లీ కేసిఆర్ చొరవతోనే జిల్లాగా ఏర్పడి ఊహించని రీతిలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. కేసిఆర్ పథకాలకు ఆకర్షితులమై బిఆర్ఎస్‌లో పార్టీలో చేరి, నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో బిఆర్ఎస్ చేరినట్లు వారు వివరించారు. ములుగు బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోసం సర్వ శక్తులు ఒడ్డి 25 వేల మెజార్టీతో గెలిపించుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చందూలాల్ కుమారుడు అజ్మీర ధరం సింగ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పోమా నాయక్, ఓడిసిఎంఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పొదెం క్రిష్ణ ప్రసాద్, నాయకులు రియాజ్ మీర్జా, సకినాల శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్టుషాపు తనిఖీల్లో పట్టుబడిన మద్యం

**పెద్దవంగర, అక్టోబర్15, ప్రభాతవార్త**



పెద్దవంగర మండలంలోని బావోజితండా, చిన్నవంగర గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహించగా విశ్వసనీయ సమాచారం మేరకు కిష్టుతండాకు చెందిన నూనావత్ జ్యోతి తన కిరాణాషాపులో ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా విక్రయిస్తున్న మద్యం బాటిళ్లు, బీరు సీసాలను స్వాధీన పర్చుకున్నారు. వీటి విలువ సుమారు రూ.89,510 ఉంటుందని జ్యోతిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై రాజు తెలిపారు.